ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 273, పేజీలు - 09


శుక్రవారం, జనవరి 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam, Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885624336
STOOP
TAILORS&TEXTILES
SUITING, SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## ఢిల్లీ సహా ఉత్తర భారతాన్ని వణికించిన భూకంపం

**- కాశ్మీర్‌లో విరిగిపడ్డ కొండచరియలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం ధాటికి భారత్, పాకిస్థాన్‌లలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. గురువారం మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రతతో భారీ భూకంపం నమోదైనట్లు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించింది. ఈ శక్తివంతమైన భూ కంపం ధాటికి భారత్, పాకిస్థాన్ దేశాల్లో కూడా భారీ ఎత్తున ప్రకంపనలు సంభవించాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ధాటికి దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా ప్రకంపనలు వచ్చాయి. పంజాబ్, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో 6లో ▶

## రాజకీయ వివాదాలు కొనితెచ్చుకుంటున్న సీఎం..?

**- తెలంగాణలో జిల్లాలను తగ్గిస్తామన్న రేవంత్**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణం అవుతోంది. జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తామని, జిల్లాల సంఖ్య తగ్గిస్తామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఇందుకు జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలతో పాటు మండలాల పునర్వ్యవస్థీకరణ కూడా చేస్తామన్నారు. దీంతో ఎన్ని జిల్లాలను తగ్గిస్తారు.? ఏ ప్రాతిపదిక తీసుకుంటారు.? రాజకీయంగా జరిగే వివాదాలను ఎలా ఎదుర్కొంటారన్నది సస్పెన్స్‌గా మారింది.

### జిల్లాల ఏర్పాటు శాస్త్రీయంగా లేదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం

తెలంగాణలో జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగలేదనేది సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం. 33 జిల్లాలు ఏర్పాటుచేసిన గత సీఎం కేసీఆర్ జిల్లాల పేర్లు కూడా చెప్పలేరంటున్నారు. కొన్ని జిల్లాల్లో ముగ్గురు నలుగురు జడ్పీటీసీలు మాత్రమే ఉన్నారని జడ్పీ సమావేశం నిర్వహిస్తే వేదికపై ఉండేవారు తప్ప కింద ఉండే వారు లేరని విమర్శలు గుప్పించారు. అందుకే జిల్లాలు, మండలాల విభజనపై బడ్జెట్ సమావేశాల్లో చర్చిస్తామని, దీనికోసం జ్యుడిషియల్ కమిషన్ నియమించి, ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

### రాజకీయ డిమాండ్ ఉన్న ప్రతీ చోటా జిల్లాల ఏర్పాటు

తెలంగాణ ఏర్పాటు తర్వాత పది జిల్లాలను 33 జిల్లాలుగా తెలంగాణ ప్రభుత్వం విభజించింది. 464 మండలాలను 612 మండలాలుగా విభజించింది. రెవెన్యూ డివిజన్లు 37 ఉంటే వాటిని 74కు పెంచారు. 8368 గ్రామపంచాయతీలను 12,769 గ్రామపంచాయతీలుగా పునర్వ్యవస్థీకరించారు. రాజకీయ పరంగా ఎక్కడ మేలు జరుగుతుందని అనుకుంటే అక్కడ జిల్లాలు, మండలాలు, రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారన్న ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి. పునర్విభజన సమయంలో 6లో ▶

## సోనియా మా కోరిక మన్నిస్తారనే అనుకుంటున్నాం



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన పార్లమెంట్ కో ఆర్డినేటర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. ఆ సమావేశం తర్వాత న్యూఢిల్లీలో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 6లో ▶

## తెలంగాణలో 'గూగుల్' పెట్టుబడులు

**- వివిధ రంగాల్లో కాంగ్రెస్ సర్కారుతో భాగస్వామ్యం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో దూకుడు ప్రదర్శిస్తోంది. ఇప్పటికే పాలనపరంగా కీలక నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ సర్కార్ 6లో ▶

## కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణి బయటపడింది

**- అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించడంపై కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అయోధ్య ఆహ్వానాన్ని కాంగ్రెస్ పార్టీ తిరస్కరించడం రాజకీయ దృక్పథంతో తీసుకున్న నిర్ణయమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హస్తం పార్టీ ఎప్పుడూ జాతీయ దృక్పథంతో వ్యవహరించలేదని మండిపడ్డారు. ధార్మిక కార్యక్రమాన్ని ఆ పార్టీ బహిష్కరిస్తోందని ఈ నిర్ణయంతో కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణి ఏ విధంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. 'దేశంలో రోజురోజుకూ ఆధ్యాత్మికత పెరుగుతోంది. అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపన జరుగుతుంటే వారికి కంటగింపుగా ఉంది. హస్తం పార్టీ ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. జనవరి 22 కోసం

దేశమంతా ఎదురు చూస్తోంది. 50 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఇప్పుడు అభద్రతా భావంలో ఉంది.' అని పేర్కొన్నారు.

### వారికి బహిష్కరణ అలవాటే

కాంగ్రెస్ పార్టీకి బహిష్కరించడం అలవాటుగా మారిందని అయోధ్య కేసు విచారణ సమయంలోనూ వితండవాదం చేసిందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాలను, జీ20 సమావేశాలను, ఎన్నికల కమిషన్ సమావేశాలను హస్తం పార్టీ బహిష్కరించిందని గుర్తు చేశారు. హిందువులకు సంబంధించిన ప్రతీ అంశాన్ని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. హస్తం పార్టీకి దేశ సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవం లేదని విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాయకత్వంతో భారత సంప్రదాయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతోందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అయోధ్య రామాలయ ట్రస్ట్ అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తుందని చెప్పారు. దేశ సమగ్రతను దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ముస్లిం మత పెద్దలు, క్రిస్టియన్ మత పెద్దలు అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్టకు హాజరవుతున్నట్లు చెప్పారు.

### దానిపై కేసు నమోదా.?

మరోవైపు, అయోధ్య 6లో ▶

## చంద్రబాబు కొత్త లెక్కలు

**- సంక్రాంతికి టీడీపీ తొలి జాబితా**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతోంది. ప్రధాన పార్టీలో గెలుపుపైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. వైసీపీలో ఇంఛార్జ్ ల మార్పు కొనసాగుతోంది. సీట్లు రాని కొందరు పార్టీ వీడుతున్నారు. ఈ వారంలోనే మొత్తం అభ్యర్దులను ఖరారు చేస్తామని వైసీపీ చెబుతోంది. ఈ సమయంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు అభ్యర్దుల ప్రకటనపైన ఫోకస్ చేసారు. సంక్రాంతికి పార్టీ తొలి అభ్యర్దుల జాబితా విడుదలకు నిర్ణయించారు. ఈ లిస్టులో ఉండే వారి పేర్లు దాదాపు ఫైనల్ అయ్యాయి.

### చంద్రబాబు కసరత్తు

ఈ సారి ఎన్నికలు టీడీపీకి నవ్ ఆర్ నెవర్ గా మారుతున్నాయి. జనసేనతో పొత్తు ఖాయం చేసుకున్న టీడీపీ జగన్ ను ఓడించేందుకు ఏ అవకాశం వదులుకోకూడదని భావిస్తోంది. అభ్యర్దుల ఎంపిక విషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తోంది. 6లో ▶

## జగనన్న తోడు పథకం దేశానికే ఆదర్శం

**- వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిన సీఎం జగన్**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శమని నిరుపేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని సీఎం జగన్ చెప్పారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎనిమిదో విడత 'జగనన్న తోడు' పథకం కింద నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 13.64 కోట్లు చెల్లించనున్నారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ 3.95 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు, అంతకుపైన కలిపి రూ. 417.94 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తోంది. మొత్తంగా రూ. 431.58 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఒక్కొక్కరికి ఏటా రూ. 10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నామని, రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ. 1,000 చొప్పున జోడిస్తూ రూ. 13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 16,73,580 చిరువ్యాపారులకు వడ్డీ చెల్లించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 87.13 శాతం అక్కచెల్లెమ్మలు లబ్ధి పొందారని, ఇది మహిళా సాధికారతలో మరో విప్లవమని పేర్కొన్నారు. 'దేశానికే ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలిచింది. దేశం మొత్తం మీద పీఎం స్వనిధి పథకం కింద 58.63 లక్షల మందికి రుణాలు ఇస్తే రాష్ట్రంలోనే 16.74 లక్షల మంది ఉన్నారు. కేంద్రం రూ. 10,220 కోట్లు ఇస్తే మన రాష్ట్రంలో రూ. 3,337 కోట్లు ఇచ్చాం.' అని సీఎం పేర్కొన్నారు.

??వాటితోనే సాధ్యం

అన్ని రాష్ట్రాలు కలిపి కేంద్రం ఇచ్చే 7 శాతం రుణాలు ఇస్తుంటే.. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్డీ రూపంలో రూ. 88 కోట్లు చెల్లించినట్లు జగన్ తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని ఉద్ఘాటించారు. పారదర్శకంగా రుణాలు ఇప్పించగలుగుతున్నామని, అదే విధంగా వాళ్లు రుణాలు చెల్లించేలా ఈ వ్యవస్థ ఉపయోగపడిందని అన్నారు. రుణాల రికవరీ 90 శాతం పైగానే ఉందని తెలిపారు. 6లో ▶

## అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయింది

**- మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై కేటీఆర్ సమీక్ష**

- చేసింది చెప్పుకోలేకే ఓటమి
- గెలుస్తామని కాంగ్రెస్ అనుకోలేదన్న కేటీఆర్
- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చేసింది చెప్పుకోలేకపోవడం వల్లనే పరాజయం పాలయ్యామని కేటీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకోలేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హామీలిచ్చారు. కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో 6లో ▶

## వైసీపీ కొత్త ఇంఛార్జిల మూడో జాబితా విడుదల


**- ఈసారి 21 మందికి చోటు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి అధికారం చేపట్టటమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే పలు కీలక మార్పులకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. వై నాట్ 175 నినాదంతో ముందుకెళ్తున్న జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గాల్లో బలమైన ఇంఛార్జులను నియమించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే పలు నియోజకవర్గాలకు కొత్త ఇంఛార్జులను నియమించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాజాగా వైసీపీ ఇంఛార్జుల మూడో జాబితాను విడుదల చేశారు. ఈ సారి 21 స్థానాల్లో కొత్త ఇంఛార్జులను నియమించారు జగన్. మూడో జాబితాను 6లో ▶

## జిన్‌పింగ్‌తో మాల్దీవ్స్ అధ్యక్షుడి భేటీ

**- భారత్‌ని కవ్వించడానికేనా.?**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, మాల్దీవ్స్ మధ్య విభేదాలు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే మాల్దీవ్స్ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజూ భారత్‌తో మైత్రిని పక్కన పెట్టేయాలని చూస్తున్నారు. అదే సమయంలో చైనాకి దగ్గరవుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. భారత్‌తో వివాదం నడుస్తున్న సమయంలోనే ఇలా భేటీ అవడం కీలకంగా మారింది. ఐదు రోజుల పాటు చైనాలో ముయిజూ పర్యటించనున్నారు. ఈ సందర్భంగానే "చైనా మాకు అత్యంత సన్నిహితమైన దేశం. అభివృద్ధిలో కలిసి ముందుకు నడుస్తాం" అని ప్రకటన కూడా చేశారు. చైనా మీడియా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు. ఇద్దరు నేతలూ సమావేశమయ్యారని, కానీ ఏ అంశాలపై చర్చించారో స్పష్టంగా తెలియదని తెలిపింది. అయితే ఈ భేటీలో రెండు దేశాలూ 20 కీలక ఒప్పందాలపై సంతకాలు చేసినట్టు సమాచారం. 6లో ▶

## విద్యార్థులు స్వామి వివేకానందను

# ఆదర్శంగా తీసుకోవాలి

**- సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** విద్యార్థులు స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ సూచించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సూరారంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత్ వికాస పరిషత్ సభ్యులు, సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు టీవీలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి ఇష్టంతో చదువుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా వినాలని తద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. నిత్యం పర్యావరణాన్ని కాపాడటం విద్యార్థులు తమ బాధ్యతగా గుర్తించాలని సూచించారు. విద్యార్థులు స్వామి వివేకానంద జీవిత చరిత్రను చదివి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని గొప్ప దేశభక్తులుగా ఎదగాలన్నారు. అనంతరం మాజీ ప్రిన్సిపల్, జాతీయ సాహిత్య పరిషత్ సలహాదారు విజయ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని, మేధావులు, గురువులు ఇచ్చిన సూచనలు పాటించాలని అన్నారు. హెచ్‌ఎం యాదగిరి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, ఆటల పోటీలు భారతదేశ ఔన్నత్యం గురించి స్వతంత్ర్య సమరయోధుల గురించి, స్వామి వివేకానందుడి బోధనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావిద్, మల్లికార్జున్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ డివిజన్ పరిధిలోని లోని అయ్యప్ప సొసైటీ లో దుర్గామాత గుడిదగ్గర ఆర్యవైశ్య అన్నప్రసాదా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెలా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతు%శీ%దని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం జనవరి 2023 న మొదలు పెట్టి నేటికి విజయవంతంగా జరపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ట్రాఫిక్ సీ.ఐ. నరసయ్య ,సెక్టర్ ఇన్స్పెక్టర్ అరుణ్. కమిటీ సభ్యులైన.బాదం శరవలింగం అధ్యక్షతన, కార్యదర్శి.ఎం.హరిశంకర్, కోశాధికారి.ఆకారం వెంకటేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడుతున్న యువకుడి అరెస్ట్..



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాదాపూర్ జోన్ డీసీపీ డాక్టర్. వినీత్ వివరాలు వెల్లడించారు.జల్సాలకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడుతున్న యువకుడిని అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులను అభినందించారు.మియాపూర్ చందానగర్ గచ్చిబౌలి %ఖూఎదీ% పోలీస్ స్టేషన్ పరిధిల్లో దాదాపు 20 ఇంట్లో దొంగతానలకు పాల్పడినట్లు వెల్లడించారు.నిందితుడి నుంచి 16 లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలు రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శ్రీకాకుళం జిల్లా విక్రమపురం గ్రామానికి చెందిన అభిలాష్ (29) నగరంలో %ఖూఎదీ% లో నివాసం ఉంటున్నాడు.మహరాష్ట్ర నాగ్ పుర్లో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతు మద్యలో మానేశాడు.జల్సాలకు అలవాటు పడి ఈజి మని కోసం దొంగతానలకు అలవాటు పడ్డాడు.తాళం వేసిన ఇండ్లు,సెక్యూరిటీ తక్కువగా ఇండ్లు లక్ష్యంగా చేసుకుని దొంగతనలకు పాల్పడే వాడు. అపార్ట్మెంట్స్ ఎవరైనా అనుమానం వచ్చి అడిగితే డేలివరి బాయ్ అని తప్పించుకోనేవడు.ఇతనిపై పిడి యాక్టు పెడతామని మాదాపూర్ డిసిపి అన్నారు.

## సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనం,

**- మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లి రోహిత్ రావు.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో విడియో కాన్ఫరెన్స్ హల్ లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టరు రమేష్ తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా:మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల వల్ల రైతులకు లబ్ది చేకూరుతుందన్నరు.రైతు కు ఏ లాంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు .అదనపు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనమన్నరు ,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు %వావ% యేసయ్యా, ఈ ఈ శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు,సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో 2024-25 విద్య సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులకు 200 రూపాయలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ దివ్యాంగులకు,125 రూపాయలు చెల్లించాలన్నరు. ప్రవేశాలకు ఈ నెల 12 నుండి ఫిబ్రవరి 22వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సంక్రాంతి సంబరాలు డుడు బసవన్న స్వరాలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లిటిల్ హార్ట్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా బుక అల్లాడి శ్రీకాంత్ సహ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జరుపుకున్నారు. వచ్చే 14 వ తారీకు సంక్రాంతి ఉన్న సందర్భంలో నాగరికత పెరిగి హిందు సంస్కృతిని మర్చిపోయిన జనాలకు విద్యార్థులకు సంక్రాంతి అంటే ఇలా ఉండేది అని వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఇవన్నీ నిజంగా జరిగేటివి ఇప్పుడు పండగకు మాత్రమే జరుగుతున్నాయి అవి ఈ విధంగా ఉన్నాయి సంక్రాంతి రోజు ఉదయాన్నే లేచి ఆడపడుచులు ఆవుపెండతో అలుకు చల్లి దాపై సున్నపు ముగ్గును వేసి గొబ్బెమ్మలు పెట్టి వాటిపై పూలు పెట్టేవారు అది సైన్స్ పరంగా ఆవు పేడపై సున్నం వేయడం వల్ల ఆ రెండు టీ కలయికనే క్రిమి కీటకాలను ఇంట్లోకి రానీయకపోతుండేగంగిరెద్దుల వాడు వచ్చిన వారికి తోచినంత సహాయం దానం చేసి గంగిరెద్దును మొక్కి దాంతో కొద్దిసేపు నిలబడితే రోగాలు నేటి రావు అనేది నిజం కానీ ఇప్పుడు ఆవులెక్కడున్నాయి కాబట్టి ఆవుల బదులు హాస్పిటల్ కి వెళ్తున్న జనాలు ఆవులను పెంచితే పెండ వస్తుంది పెంట ఉంటే పంట పండుతుందని ఒక నానుడి ఉండేది అన్నారు. అలాంటిది పతంగులు ఎగురవేస్తే కంటి జబ్బులు తగ్గుతాయనేది సైన్స్ పరంగా ఉందిఈ సంబరాలలో లిటిల్ ఆర్ట్స్ పాఠశాల సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ షైన్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు




**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని సన్ షైన్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు వెచ్చని గుబ్బెమ్మలతో వేసిన ముగ్గులతో ఎగిరిపడే గాలిపటంలతో చిన్నారుల సమక్షంలో కొన్ని గంటలపాటు సంతోషభరితంగా కొనసాగింది. సంక్రాంతి పండుగను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ఇంజాపురం మహేందర్ మేనేజింగ్ డైరెక్టర్ గంగరాజుల సుమలత మాట్లాడుతూ వెచ్చని భోగి మంటలతో చలికాచుకుంటూ ఆటపాటలతో మొదలైన సంక్రాంతి పిండి వంటలతో మధురంగా చుట్టాలు చుట్టూరా కోడిపందాలు ముగ్గులు వంటి మధ్యలో గొబ్బెమ్మలు అంబరపరిచే పల్లెటూరి అందాలు మాటల్లో చెప్పరానివి ఆకాశంలో అలా రంగురంగుల పతంగులు మబ్బులను తాకేలా ఎగురుతూ ఉంటే చిన్నారి కేరింతలు చిరునవ్వులు అందులో తెగిపడిన గాలిపటం పిల్లలు చేసే అల్లర్లు చూడ ముచ్చటగా ఉన్నాయని అంటూ సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు పిల్లలంతా ఒకటొకటిగా ఆటల్లో ముగ్గులు అవుతారని పిల్లలందరూ గాలిపటాలను చేతపట్టి ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు వయిస్తూ పండగ సెలవులను ఆనందంగా గడపాలని పిల్లలకి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## మెదక్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తానని ఆ యూనియన్ అధ్యక్షులు ఆరేళ్ళ జనార్దన్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లు సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆరేళ్ళ జనార్ధన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి గా పి. రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా తారక శ్రీనివాస్, కోశాధికారి గా నాగుల గారి శివకుమార్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కాసా భిక్షపతి, కార్యదర్శి గా రవీందర్ గౌడ్ తో పాటు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఆటో డ్రైవర్ లు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనదృష్టికి ఇసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## లోకసభ ఎన్నికల -2024 , ను దృష్టి లో ఉంచుకొని అధికారులందరూ అప్రమత్తం గా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు.**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మెదక్ - 06 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం లో జిల్లా ఎస్పీ డా: బి బాలస్వామి ఐపీస్ , సిద్ధిపేట అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్ తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న లోకసభ ఎన్నికల కోసం జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేశారు.7 (మెదక్ ,నర్సాపూర్ , సిద్ధిపేట ,దుబ్బాక , గజ్వేల్, సంగారెడ్డి,పటన్ చెరువు,) నియోజకవర్గ లలో వనరబుల్ మ్యాపింగ్,తయారు చేయాలని,ఫామ్ 6 ,ఫామ్ 8 లు పెండింగ్ లో ఉంటే త్వరిత గతిన పూర్తి చేయాలని, ఫామ్ ప్రాసెస్ ఎది కూడా పెండింగ్ లో ఉందొద్దన్నరు.స్వీప్ కార్యక్రమాలు పూర్తి స్థాయి లో వినియోగించుకోవాలని,ఎన్నికల సిబ్బందిని నియమించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.ఎస్ ఎస్ టి , ఏటి , వి ఎస్ టి , ఎఫ్ ఎస్ టి ఎఫ్ ఎస్ ,ఎంసీసీ లాంటి అన్ని టీమ్ ల ను పక్బందిగా నియమించాలని, నూతన టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు.7 నియోజక వర్గాలకు నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్,రిసెప్షన్ సెంటర్,స్ట్రాంగ్ రూం , కౌంటింగ్సెంటర్లనుఅధికారులుపరిశీలించాలన్నారు.ఓటరు నమోదు పూర్తిచేయాలని,ఓటరు నమోదు లో ఫోటో మార్పు,డబుల్ ఎంట్రీ, చిరునామా మార్పు,మరణించిన వారి వివరాలు సరిచూడలన్నరు. పోలింగ్ కేంద్రాల వివరాలు , సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ,%దీూా% లకు శిక్షణ ఇవ్వలని, 1,2 వా ర్యా%శీ%డమైజేషన్ పూర్తి చేయాలని,పోస్టల్ బ్యాలెట్ ,ఫామ్ 12 ను పూర్తి చేయాలని,ఓటరు జాబితా ను చివరి పబ్లికేషన్ కు పూర్తి చేసి అందిచలనిఅధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు వేంకటేశ్వర్లు, సిద్ధిపేట అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్ ,ఆర్డీఓ లు తహశీల్దార్ లు,అదనపు ఎస్పీ పాల్గొన్నారు.

## జిల్లా సహాయ కార్యదర్శి గా బాల్ రాజు ఎన్నిక



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శిగా బాల్ రాజు పుల్కల్ మండల్ గా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి, రాష్ట్ర అధ్యక్షులు రమేష్ అన్న కి, ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ అన్న కి, నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం విజయ్ కుమార్ కి, ప్రధాన కార్యదర్శి ఇందూరు కృష్ణ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాకు సాధ్యమైనంతవరకు జిల్లాలో యూనియన్ ని బలోపేతం చేయడానికి ఎల్లవేళలా ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.

## ఎంపీ రంజిత్ రెడ్డికి ధన్యవాదాలు తెల్పిన ముస్లిం మైనారిటీ సభ్యులు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** పరిగిలో జరిగిన ఇస్తేమా ఏర్పాట్లలో తన వంతుగా కృషి చేసిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ని బిఆర్ఎస్ యువ నాయకులు ఫారూఖ్,సలావుద్దీన్ ల నేతృత్వంలో ముస్లిం మైనారిటీ యువ నాయకులతో కలిసి అభినందనలు తెలిపారు. లక్షలాది మంది హాజరైన ఇస్తేమాకు ఎంపీ రంజిత్ రెడ్డి ప్రభుత్వం తరుపున నిధులు మంజూరుతో పాటు స్వచ్ఛందంగా తన నిధులతో ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించటం ఎంతో గొప్ప విషయం అన్నారు.అదేవిధంగా చివరిరోజున సుమారు 15 వేల మందికి పండ్లు,బిస్కెట్లు, నీరు అందించటం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.అంతకుముందు ఏర్పాట్లను కూడా పరిశీలించి,తగు సూచనలు చేసారన్నారు.గురువారం నగరంలోని ఎంపీ నివాసంలో కలిసి అందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు.మైనార్టీల సంక్షేమం కోసం ఎంపీ రంజిత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని,ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేసే ప్రజా నాయకునికి అండగా ఉంటామని ఫారూఖ్ తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో అన్ని వర్గాల, ముఖ్యంగా యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ సందర్భంగా వారు ఎంపీ రంజిత్ రెడ్డిని అభినందించారు.

## శ్రీశైలం మల్లన్న సమీపంలో ఏడు అడుగుల నాగదేవత దర్శనం

**- భయ్యాదోనాలకు గురైన మల్లన్న భక్తులు, అధికారులు**

**- చాకచక్యంగ పట్టుకున్న స్నేక్ క్యాచెర్ ఖాళీ**



శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీశైలం ప్రముఖ పుణ్యం క్షేత్రం స్వామిఅమ్మవార్ల గర్భ గుడి వైపునా ఉన్న దక్షిణనా కల్యాణమండపం సమీపంలో ఏడు అడుగుల నాగుపాము హల్చల్ చేసింది. అమ్మవారు దర్శనానికి వెళ్లే భక్తులు చూసి భయాందోళకు గురయ్యారు, దాన్ని గమనించిన ఆలయ అధికారులకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ స్నేక్ క్యాచెర్ ఖాళీ కి సమాచారం ఇవ్వడం తో హుటాహుటిన అక్కడికి చేరుకొని ఏడు అడుగుల నాగపామును చాకచక్యంగ వ్యవహరించి పట్టుకోవడం జరిగింది. మల్లన్న భక్తులు ఆలయ అధికారులు ఊపిరి పీల్చున్నారు.

# జాతీయ రహదారి 65పై వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

- రహదారి వెంట గ్రామాల రైతుల అప్రమత్తత అవసరం
- ఎస్పీ, రాహుల్ హెగ్డే

**సూర్యాపేట** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది, కావున జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 65 పై ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా జిల్లా పోలీసు నివారణ చర్యలు చేపట్టడం జరిగినదని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని కోరినారు. అదికవేగం తో వాహనాలు నడవద్దు, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు అని అన్నారు.దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నది తగు జాగ్రత్తలు పాటించాలి.వాహనాలు కండిషన్ లో ఉండాలి,చలి ప్రభావం, పొగమంచు ఉంటుంది రాత్రి కావున ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తత అవసరం అని కోరినారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు పోన్ చేసి సహాయం పొందాలి. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు అని విజ్ఞప్తి చేశారు. బారి వాహనాలు ఒక క్రమంలో వెళ్ళాలి, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు అన్నారు.ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదం అని గమనించాలి అన్నారు.సిబ్బంది రోడ్లపై గస్తీ నిర్వహించాలి, పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి అని కోరినారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలి అని సిబ్బందిని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**కోరుట్ల** కోరుట్ల పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ పరహత్-రహీం , ఆయన భార్య రహీం ఇటీవల బీఆర్ఎస్ పార్టీ విడిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన సంగతి తెలిసిందే... అయితే గురువారం మెట్ పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోబీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణానికి చెందిన 18 వ వార్డు కౌన్సిలర్ పరహత్- రహీం , తోపాటు ఆయన భార్త రహీం లుఆరు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారుతిరిగిబీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎవ్వరు కూడా పార్టీ మారే ఉద్దేశం లేదని మేమందరం కూడా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం- అనీల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, నాయకులు సయ్యద్ ఫహీం, సజ్జు, హాఫీజ్ , జిందం లక్ష్మినారాయణ, బద్ది మురళి, సనావోద్దీన్, మోసిన్, తలహా తదితరులు పాల్గొన్నారు

# జనవరి 31, లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వ్యాపారం నిర్వహిస్తున్న యాజమానులకు అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ డిసెంబర్ 31, 2023తో ముగిసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొత్తగా జనవరి 31, 2024లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. చెల్లింపు తర్వాత ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని అన్నారు. ఇది జనవరి 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు చెల్లుబాటు అవుతుందని చెప్పారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నార్మ్స్ (ఇూఆః) అమలుపై ఓండజఆ జూన్ 22, 2017 నాటి ఉ.ూ.ఖీబి.ఔనీ.459 ప్రకారం పునరుద్ధరణ ధరను చెల్లించిన తర్వాత ట్రేడ్ లైసెన్స్ ఆటోమేటిక్‌గా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. అంతేకాదు ఈనెలలోగా రెన్యూవల్ చేసుకోవడంలో విఫలమైతే అదనంగా మరింత రుసుం చెల్లించాల్సి వస్తుందని వెల్లడించారు. లైసెన్స్ రుసుముతో పాటు, ట్రేడ్ లైసెన్స్ రుసుము రూ. 5000 వరకు ఉన్న ట్రేడ్‌లపై 10% మొత్తాన్ని వసూలు చేయనున్నట్లు చెప్పారు. మరోవైపు 5000 కంటే ఎక్కువ ట్రేడ్ లైసెన్స్ రుసుము ఉన్న ట్రేడ్‌లపై రూ.1000 విధించబడుతుందన్నారు. అన్ని ట్రేడ్‌లకు తెలంగాణ గ్రీన్ ఫండ్‌గా ప్రతి కొత్త లైసెన్స్ లేదా ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ ఉంటుందని ప్రకటించారు.జూలై 27, 2017 నాటి రిజల్యూషన్ నెం.19 ప్రకారం లైసెన్సు లేకుండా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే ఆ సమయంలో వ్యాపారికి 100% జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. దీంతోపాటు 10% జరిమానా కూడా విధించబడుతుందని స్పష్టం చేశారు.

# షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ పదవి ఇవ్వొద్దు : హర్షకుమార్



**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ పదవీని ఇటీవల పార్టీలో చేరిన వైఎస్ షర్మిలకు ఇచ్చే అవకాశం ఉంది. పార్టీలో చేరే సమయంలో హైకమాండ్ పెద్దలు మాట ఇచ్చారని విశ్వసనీయ సమాచారం. షర్మిలకు అధ్యక్ష పదవీ ఇవ్వొద్దని కొందరు నేతలు అంటున్నారు. ఏపీ కాంగ్రెస్‌లో రెబల్, మాజీ ఎంపీ హర్షకుమార్ బహిరంగంగా వ్యతిరేకించారు. 'షర్మిల తెలంగాణకు చెందిన వారు. ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం లేదు.

ఇక్కడ పార్టీ పగ్గాలు అప్పగించడం సరికాదు. తెలంగాణ కోడలు అయినందున ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను ఇవ్వొద్దు' అని హర్షకుమార్ స్పష్టంచేశారు. అతని వ్యాఖ్యలపై ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ స్పందించాల్సి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌ను గద్దె దింపేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని హర్షకుమార్ అంటున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన రాజమండ్రిలో 'దళిత సింహగర్జన' నిర్వహిస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయని గుర్తుచేశారు. కేసులు నమోదు చేశారని ఒక్కరికి కూడా న్యాయం జరగలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను అమలాపురం లోక్ సభ నుంచి పోటీ చేస్తానని చెబుతున్నారు.ప్రస్తుతం ఏపీ పీసీసీ చీఫ్‌గా గిడుగు రుద్రరాజు ఉన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏపీలో కాంగ్రెస్ ప్రభావం పూర్తిగా తగ్గింది. ఒక్క అసెంబ్లీ, లోక్ సభ సీటును గెలవలేదు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలను రంగంలోకి దింపింది. పదవీపై ఇప్పటివరకు ప్రకటన చేయలేదు. పీసీసీ చీఫ్‌గా చేయొద్దని హర్షకుమార్ అంటున్నారు. దీనిపై హైకమాండ్ ఏం ఆలోచన చేయనుందో చూడాలి.

# మాతా శిశు సంరక్షణ

- కేంద్రానికి వచ్చే వారికి సరైన వైద్య సేవలు అందించాలి
- మాతా శిశు కేంద్రంలోని ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర



**జగిత్యాల :** మాతా శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే వారికి సరైన వైద్య సేవలు అందించాలని,మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర అన్నారు. గురువారం రోజున ఆయన మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కేంద్రం పై ప్రజావాణి లో ఫిర్యాదులు రావడంతో అదనపు కలెక్టర్ సందర్శించారు. కేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆయన సంభందిత పర్యవేక్షకులు రాములు నాయక్, డాక్టర్ అరుణ లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే వారికి సరైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఫిర్యాదు దారును కూడా పిలిపించి మాట్లాడారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాల డాక్టర్లతో కూడా మాట్లాడారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను సందర్శించారు.

# 12 నుంచి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేదీన ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ మల్లికార్జునస్వామివారికి ఏటా రెండుసార్లు అనగా మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మరియు మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.బ్రహ్మోత్సవ కార్యక్రమాలుఈ బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 12-01-2023 ఉదయం గం. 6:30 లకు శ్రీస్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు బ్రహ్మోత్సన సంకల్పాన్ని పఠిస్తారు. సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడుతుంది. గణపతి పూజ. తరువాత వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహావాచనం జరిపించబడుతుంది.ఈ కార్యక్రమాల తరువాత బ్రహ్మోత్సవ నిర్వహణకు ఆధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపించబడతాయి.అనంతరం కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం. మండపారాధనలు, కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానములు, పారాయణలు నిర్వహించా బడతాయి.12వ తేదీ సాయంకాలం 5.00 గంటల నుండి అంకురారోపణ అగ్నిప్రతిష్టాపనల కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత సాయంత్రం 7.00గంటల నుండి ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ ఆయా కార్యక్రమాలు, నిర్వహించబడతాయి.ముక్కోటి దేవతలను, సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిపించబడుతుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగానే ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమం, నిత్యహవనాలు జరిపించబడతాయి.బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుండి అనగా 13వ తేది నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించబడుతాయి.15వ తేదీ మకరసంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించబడుతుంది.17వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం నిర్వహించబడుతాయి.సాయంత్రం సదస్యం, నాగవల్లి ధ్వజావరోహణ నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన 18వ తేది రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

### వాహన సేవ,విశేష కార్యక్రమము

12.01.2024. ధ్వజారోహణ.
13.01.2024.బృంగి వాహన సేవ.
14.01.2024.రావణవాహనసేవ.
15.01.2024.నందివాహన సేవ బ్రహ్మోత్సవ కల్యాణం
16.01.2024.కైలాసవాహన సేవ,
17.01.2024.పూర్ణాహుతి, త్రిశూలస్నారం, సదస్యం, నాగవల్లి,ధ్వజారోహణ.
18.01.2024 అశ్వ వాహన, సేవ,

పుష్పోత్సవం, శయనోత్సవం నిర్వహించబడతాయి. కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల ఉత్సవాల సందర్భంగా ఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆర్ధిత మరియు ప్రత్యక్ష పరోక్షసేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, గణపతి హోమం, (పరోక్షసేవ) శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణం మరియు శ్రీ స్వామిఅమ్మవార్లకల్యాణం ఏకాంత సేవలను నిలుపుదల చేయబడ్డాయి.

# వైసీసీకి రక్షణ నిధి గుడ్ బై

**విజయవాడ :** వైసీపీ కి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు బై బై చెప్పేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్ దక్కదని నిర్ధారణకు వచ్చిన నేతలు వైసీపీని వీడేందుకే మొగ్గు చూపుతున్నారు. తమకు ఏ పార్టీ టికెట్ ఇస్తామంటే ఆ పార్టీ వైపే ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీల నేతలకు టచ్ లోకి వెళ్తున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాలో అధికార పార్టీకి ఊహించని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు ఝలక్ ఇస్తున్నారు. మొన్న పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, నేడు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి.తిరువూరు నుంచి వైసీపీ తరపున గెలుపొందిన రక్షణనిధికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పేసినట్లు తెలుస్తోంది. తిరువూరు నుంచి రెండు సార్లు గెలుపొందిన తనకు టికెట్ నిరాకరించడంపై ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహంతో రగిలిపోతున్నట్లు సమాచారం. తన స్థానంలో మరొకరికి సీటు ఇస్తానని చెప్పడంతో...రక్షణనిధి పక్కచూపులు చూస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన, కాంగ్రెస్ నేతలకు టచ్ లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇస్తే పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని...పక్క పార్టీ నేతలకు సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి రక్షణనిధికి దారుమూసుకుపోయాయని, అందుకే ఆయన పక్క పార్టీ నేతలకు టచ్ లోకి వెళ్లారని జోరుగా చర్చ నడుస్తోంది. పార్టీలోనే ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూతలను..రక్షణనిధి వద్దకు రాయబారం పంపారు. పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మంత్రి రాజశేఖర్ చర్చలు జరిపినప్పటికీ...రక్షణనిధి మాత్రం పార్టీలో కొనసాగేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగాలంటే తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వాల్సిందేనని, లేదంటే మరోపార్టీ చూసుకుంటాననంటూ తెగేసి చెప్పినట్లు సమాచారం. వైసీపీ మూడో జబితా విడుదల చేసిన తర్వాత మరింత మంది నేతలు రాం రాం చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వేల పేరుతో సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టేస్తున్నారు. వ్యతిరేకత ఉందని, గెలిచే అభ్యర్థులకే టికెటు ఇస్తున్నామని చెబుతున్నారు. దీన్ని జీర్ణించుకోలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు...వైసీపీ గుడ్ బై చెప్పేస్తున్నారు. నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఇప్పటికే జగన్ కు దూరమయ్యారు. నలుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీలో చేరితే...ఎమ్మెల్సీ వంశీక్రిష్ణ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అదే దారిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కూడా ఉన్నారు. కొందరు ఇప్పటికే పక్క పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి...కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో...హస్తం పార్టీకి ఊపు వచ్చింది. పాతకాపులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.

# ఊరైన వేయండి జీతాలైన పెంచండి

**- అంగన్వాడీలు ఉరితాల్లతో నిరసన**



**బద్వేలు** బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద గురువారం అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 31వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉరితాల్లతో నిరసన అతి తక్కువ వేతనం పొందుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిరాకరించడం అమానుషమాని,దశాబ్దాల పాటు పనిచేసిన వారికి గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని, కోర్కెల పరిష్కారానికై గడచిన 30రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రిలో, ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని,సమ్మెను ఉక్కుపాదంతో అణిచివేయడానికి ప్రయత్నం చేయటం సబబు కాదని, సమ్మెపై ఏస్మా ప్రయోగించడం దుర్మార్గమని, ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పి వంచిచారని, ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైంది కాదని, అంగన్వాడీల సమ్మెకు లబ్ధిదారులు, ప్రజలు, సంఘాలు, రాజకీయ పక్షాల మద్దతు ఉందని, సమ్మె భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుందని,అంగన్వాడీల న్యాయమైన కోరికలు అంగీకరించి,నిర్బంధ చర్యలు విడనాడి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు జిల్లా కార్యదర్శి. శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని డిఫీ నాయకులు సరీఫ్,సురేంద్ర, గురయ్యా,వ్యవసాయ కార్మిక సంగం నాయకులు కదిరయ్య నాయకులు రాజగోపాల్ ఐద్వా అనంతమ్మ, నాగమ్మ అంగన్వాడీ నాయకురాలు సుభాషిణి హుసేనమ్మ జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి ,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# భూహక్కుల చట్టం రద్దయ్యే వరకు పోరాటం ఆగదు!!

**బద్వేలు** ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం రద్దు అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని భారత న్యాయవాదుల సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. గురువారం భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కడప న్యాయవాదులు కడప కోర్టు గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ×'భూ హక్కుల చట్టం కాదు భూ కబ్జాల చట్టం' ×'న్యాయ వ్యవస్థను అవమాన పరుస్తున్న భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి' 'జీవో నెంబర్ 512 ను రద్దు చేయాలి' ×ప్రజల స్థిరాస్తులకు భద్రతలేని భూ హక్కుల చట్టం 27-23 ని రద్దు చేయాలి' ×న్యాయవ్యవస్థ అధికారాలను రెవెన్యూ చేతుల్లో పెడుతున్న భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాదులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కోర్టు గేటు వద్ద ఉన్న రోడ్డుపై నిరసన తెలుపుతూ న్యాయవాదులు రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది.

గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులను న్యాయవాదులు విధులను బహిష్కరించి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ తమ ఉద్యమాన్ని తేలికగా తీసుకుంటు న్నదని భారత న్యాయవాదుల సంఘం నాయకులు విమర్శించారు. ప్రజల ఆస్తుల హక్కుల పై తీర్పులు చెప్పే అధికారం న్యాయవ్యవస్థకు మాత్రమే ఉందని అలాంటిది రెవెన్యూ అధికారులు తీర్పులు చెప్పే విధంగా భూహకులు చట్టం ఉండడం చాలా ప్రమాదకరమని వారన్నారు. ప్రస్తుతం ఉన్న న్యాయవ్యవస్థ లో జోక్యం చేసుకునే విధంగా భూ హక్కుల చట్టం చేశారని దీనివలన చిన్న సన్నకారు రైతులకు తీరని నష్టం జరిగే అవకాశం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొగ్గుల గుర్రప్ప గుర్రప్ప, భారత న్యాయవాదుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, కడప టౌన్ అధ్యక్షులు రామ కొండయ్య, అమీన్ పేరా టీవి రమణ జీవి రత్నం ధర్మ అక్బర్ అలీ భువన్ రెడ్డి నాగిరెడ్డి మాజీ ఏజీపీ గడ్డం గురప్ప భారత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం రామసేకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు మస్తాన్వలి రాజశేఖర్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# బొలెరో పాల వ్యాను ఢీకొని ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

**చిత్తూరు** పలమనేరు నియోజకవర్గం మారేడుపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం గురించి వివరాలు వెల్లడించారు ఎస్.ఐ ప్రతాపరెడ్డి, పలమనేరు పట్టణం నుండి రాజేష్, నారాయణ, లోకేష్ ఒకే ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తుండగా బొలెరో పికప్ పాలలోడుతో వెళ్తూ వీరిని ఢీకొంది, రాజేష్, నారాయణ మృతి చెందగా లోకేష్ కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, బొలెరో డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.మృతుల బంధువులు మాట్లాడుతూ.. పొట్టకూటి కోసం మాడీలో వెల్డింగ్ షాప్ నిర్వహిస్తున్నారు పనిచేయడం కోసం వెళ్తూ మృతి చెందడం బాధ కలిగిస్తుందని చిన్న బిడ్డలు కలిగి ఉన్నారు వారికి న్యాయం చేయాల్సిందిగా కోరారు.

# 2 ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనమండలిలోని 2 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక నిమిత్తం కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రెండు సీట్లకూ విడివిడిగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వేర్వేరుగానే అసెంబ్లీ కార్యాలయం నోటిఫికేషన్ ఇచ్చింది. నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా.. ఈ నెల 18 వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు.

19న నామినేషన్ల పరిశీలన, 22న ఉపసంహరణ ఉంటుంది. ఈ నెల 29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. దీంతో ఆ 2 స్థానాలు ఖాళీ అయ్యాయి. వీటి పదవీ కాలం 2027, నవంబర్ 30 వరకూ ఉంది. కాగా, ప్రస్తుతం శాసనసభ్యుల బలాబలాలను చూస్తే కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ మెజార్టీ ఉంది. 2 స్థానాలకూ విడివిడిగా ఎన్నికలు జరగనుండడంతో ఆ స్థానాలు హస్తం పార్టీయే కైవసం చేసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.మరోవైపు, ఈ 2 ఎమ్మెల్సీల కోసం కాంగ్రెస్ పార్టీలో ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. అయితే, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ త్యాగం చేసిన వారికి పార్టీ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్ కుమార్, మాజీ మంత్రి చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, హర్కల వేణుగోపాల్రావు, అద్దంకి దయాకర్, మైనార్టీ కోటాలో మస్కతీ డైరీ యజమాని అలీ మస్కతి, విద్యా సంస్థల అధినేత జాఫర్ జావిద్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అటు, ఓడిపోయిన నేతలకు అవకాశం ఇవ్వాలనుకుంటే మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్ లు ఉన్నారు. మరి ఎవరికి ఈ పదవులు ఇస్తారనేది ఉత్కంఠగా మారింది.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, శుక్రవారం 12, జనవరి 2024

# చాక్లెట్లు, గంజాయి అక్రమ రవాణా

**హైదరాబాద్ :** శంషాబాద్ పోలీసులు చెప్పిన సమాచారం ప్రకారం... గత కొద్ది రోజులుగా కొత్తూరు ప్రభుత్వ బడిలో విద్యార్థులు వింతగా ప్రవరిస్తున్నారని ఫిర్యాదు అందింది. వివరాలు సేకరిస్తే చాక్లెట్లు తిన్న తర్వాత నుంచి ఇది మొదలైందని ఉపాధ్యాయులు విద్యార్థులు చెప్పారు. దీనిపై ఆధారంగా కేసు రిజిస్టర్ చేసి చుట్టుపక్కల ఉన్న షాపుల్లో తనికీలు చేసిన పోలీసులకు షాకింగ్ అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలకు సమీపంలో ఉన్న దుకాణాలు, పాన్ డబ్బాలో తనిఖీలు చేపట్టారు. చార్మినార్ గోల్డ్ మునకా పేరుతో ఉన్న చాక్లెట్లు గుర్తించారు పోలీసులు. ఇందులో 42 చాక్లెట్లు ఉన్నాయి. పరీక్షలకు పంపిస్తే అందులో గంజాయి కలిసి ఉందని తేలింది. దీంతో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ చాక్లెట్ల ఖరీదు సుమారు లక్షన్నర ఉంటుందని అంచనా వేస్తున్నారు. డబ్బు సంపాదన అక్రమ మార్గాలుతక్కువ టైంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురాశాతో కొందరు వ్యక్తులు చేసిన పనిగా పోలీసులు గుర్తించారు. ఒడిశాకు చెందిన ధీరేంద్రబహేరా కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చాడు. కొత్తూరు సమీపంలోనే ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు. వచ్చే జీతం ఖర్చులకు సరిపోవడం లేదని అడ్డదారుల్లో సంపాదనకు అలవాటు పడ్డాడు. ఒడిశాకే చెందిన సోమ్‌నాథ్ బెహ్రేన్, సూర్యమనిసాహూతో కలిసి ధీరేంద్రబహేరా చాక్లెట్ల వ్యాపారం మొదలు పెట్టారు. చార్మినార్ గోల్డ్ మునకా పేరుతో ఉన్న చాక్లెట్లను ఇవ్వడం మొదలు పెట్టారు. నార్మల్‌గా అమ్మితే పోలీసులకు చిక్కుతామని గ్రహించిన ఈ గ్యాంగ్ స్కూల్స్‌ను టార్గెట్ చేసింది. ముందుగా ప్రభుత్వ పాఠశాలను ఎంచుకున్నారు.ముందుగా విద్యార్థులకు చాక్లెట్లు ఇచ్చి మచ్చిక చేసుకుంటారు. తర్వాత వాళ్లు తీసుకొచ్చిన చాక్లెట్లు ఫ్రీగా ఇచ్చారు. కాల క్రమేనే వాటిని అమ్మడం మొదలు పెట్టారు. ఒకసారి అలవాటు పడిన విద్యార్థులు పదే పదే అడిగేవాళ్లు ఇలా అడిగేవాళ్లకు ఒక్కో చాక్లెట్ 20 రూపాయలకు అమ్మేవాళ్లు. ఈ చాక్లెట్లను స్థానికంగా వివిధ కంపెనీల్లో పని చేసే కార్మికులకి కూడా అలవాటు చేశారు. చాక్లెట్లను విద్యార్థులకు, కార్మికులకు అలవాటు చేసిన ఈ గ్యాంగ్ క్రమంగా వ్యాపారాన్ని విస్తరించింది. స్కూల్, పరిశ్రమల సమీపంలోని పాన్ డబ్బాలతోపాటు కిరాణ దుకాణాలకి కూడా విక్రయించడం స్టార్ట్ చేసింది. అయితే కొత్తూరులో కొందరు విద్యార్థులు ఈ చాక్లెట్లు తిని వింతగా ప్రవర్తించడం మొదలు పెట్టారు. గత కొన్ని రోజులుగా విద్యార్థుల ప్రవర్తనలో మార్పు గమనించిన ఉపాధ్యాయులకు అసలు విషయం ఆలస్యంగా తెలిసింది. విద్యార్థులు తినే చాక్లెట్లు పరిశీలిస్తే వాళ్లకు ఏదో అనుమానం కలిగింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఈ గ్యాంగ్ విక్రయించే చాక్లెట్లు చూస్తే అందులో ఉత్తర్‌ప్రదేశ్ అడ్రెస్‌ఉంది. వీటిని ఎలా తీసుకొచ్చారు. ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. వీళ్లేనా ఇంకా ఎవరైనా ఈ ముఠాలో ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి చాక్లెట్లు కానీ ఇతర పదార్థాలు కానీ అమ్ముతున్నట్టు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# జగనన్న తోడు దేశానికే ఆదర్శం

**విజయవాడ :** జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శమని.. నిరుపేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని సీఎం జగన్ చెప్పారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎనిమిదో విడత 'జగనన్న తోడు' పథకం కింద నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్లు చెల్లించనున్నారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. 3.95 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, అంతకుపైన కలిపి రూ.417.94 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తోంది. మొత్తంగా రూ.431.58 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నామని, రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 16,73,580 చిరువ్యాపారులకు వడ్డీ చెల్లించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 87.13 శాతం అక్కచెల్లెమ్మలు లబ్ధి పొందారని, ఇది మహిళా సాధికారతలో మరో విప్లవమని పేర్కొన్నారు. 'దేశానికే ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలిచింది. దేశం మొత్తం మీద పీఎం స్వనిధి పథకం కింద 58.63 లక్షల మందికి రుణాలు ఇస్తే.. రాష్ట్రంలోనే 16.74 లక్షల మంది ఉన్నారు. కేంద్రం రూ.10,220 కోట్లు ఇస్తే మన రాష్ట్రంలో రూ.3,337 కోట్లు ఇచ్చాం.' అని సీఎం పేర్కొన్నారు.అన్ని రాష్ట్రాలు కలిపి కేంద్రం ఇచ్చే 7 శాతం రుణాలు ఇస్తుంటే.. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్డీ రూపంలో రూ.88 కోట్లు చెల్లించినట్లు జగన్ తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని ఉద్ఘాటించారు. పారదర్శకంగా రుణాలు ఇప్పించగలుగుతున్నామని, అదే విధంగా వాళ్లు రుణాలు చెల్లించేలా ఈ వ్యవస్థ ఉపయోగపడిందని అన్నారు. రుణాల రికవరీ 90 శాతం పైగానే ఉందని తెలిపారు. నాలుగున్నరేళ్లలో గొప్ప అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా ప్రజలకు మంచి చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు వారి కాళ్ల మీద నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణాన్ని సున్నా వడ్డీకే ఇస్తుంది. రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1000 చొప్పున జోడిస్తూ రూ.13 వేల వరకూ వడ్డీ లేని రుణాన్ని అందిస్తున్నారు. 8వ విడతగా రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటి వరకూ వడ్డీ లేని రుణాలు రూ.3,373.73 కోట్లు అందించారు. 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న వారు, తోపుడు బండ్లపై కూరగాయలు, పండ్లు, టిఫిన్స్ అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు, సైకిల్, మోటార్ సైకిళ్లు, ఆటోలపై వ్యాపారాలు చేసుకునే వారు, చేనేత, సంప్రదాయ చేతి వృత్తుల కళాకారులకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నారు.

# నాని వర్సెస్ చిన్ని...

**విజయవాడ :** వారం రోజుల నుంచి విజయవాడ రాజకీయం గుంటూరు కారం కంటే ఘాటుగా ఉంది. ఎంపీ కేశినేని నాని( వైసీపీలో చేరుతున్నారని ప్రకటన చేసిన తర్వాత మరింత హాట్‌హాట్‌గా మారింది.

ఆయన వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటిస్తూనే టీడీపీ అధినేత చంద్రబాబుపై, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎంపీ కేశినేని నాని చేసిన కామెంట్స్‌పై టీడీపీ నుంచి అదే తీరున రియాక్షన్ వస్తోంది. బుధవారం సాయంత్రం బుద్ద వెంకన్న సవాల్ విసిరితే ఇవాళ మరో నేత ఫైర్ అయ్యారు. తాజాగా కేశినేని నాని సోదరుడు చిన్నిగా పిలుచుకునే కేశినేని శివనాథ్ విమర్శలు గుప్పించారు. తమ కుటుంబంలో విభేదాలు తాజాగా వచ్చినవి కావని 1999 నుంచే ఉన్నాయని అన్నారు. కుటుంబ విభేదాలకు చంద్రబాబుకు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేశినేని కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెట్టారన్న నాని కామెంట్స్‌పై ఘాటుగా స్పందించారు చిన్ని. ఇరవై ఏళ్ల నుంచే తమ ఫ్యామిలీలో కలహాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కొత్తగా చంద్రబాబు సృష్టించింది ఏమీ లేదన్నారు. నాని వెళ్లినంత మాత్రాన నష్టం లేదన్న చిన్నిటీడీపీ నుంచి నాని లాంటివాళ్లు వెళ్లిపోయినంత మాత్రాన జరిగేదేమీ లేదన్నారు చిన్ని. టీడీపీ లాంటి పార్టీని ఎవరూ ఏం చేయలేరని చెప్పుకొచ్చారు. నాని లాంటి వాళ్లు, నారా , నందమూరి ఫ్యామిలీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వాళ్లు పెట్టిన రాజకీయ భిక్షను మరిచిపోయి మాట్లాడటం సరికాదని సూచించారు. బుధవారం సీఎం జగన్‌తో సమావేశం అయిన తర్వాత మీడియాతో మాట్లాడిన కేశినేని నాని టీడీపీ, చంద్రబాబు సహా ఇతర నేతలపై పరుష పదజాలంతో విమర్శలు చేశారు. సొంత వ్యాపారాల కంటే టీడీపీ కోసమే ఎక్కువగా పని చేశానని ఎంతో మంది చెప్పినా పట్టించుకోకుండా, పార్టీలోనే కొనసాగానని అన్నారు. ఇన్ని రోజులు టీడీపీ కోసం, ప్రజల కోసం ఎంతో చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందని.. టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు అని కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కార్పొరేషన్, జనరల్ ఎలక్షన్ ఖర్చులు తానే భరించినా, అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయని చెప్పారు. టీడీపీలో ఇంక అవమానాలు భరించలేకనే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నేతల నుంచి ఎన్ని అవమానాలు ఎదురైనా తట్టుకుని నిలబడ్డానని, చంద్రబాబు పచ్చి మోసగాడు అని ప్రమాణానికి తీసుకు, కానీ ఈ స్థాయిలో మోసం చేస్తారని ఊహించలేదన్నారు. రాబిన్ శర్మ టీమ్ మన పార్టీకి ఎన్నికల్లో 5 కంటే ఎక్కువ సీట్లు రావని చెప్పారని.. కానీ ఆ రిపోర్ట్ బయటకు రావొద్దని తనకు సూచించినట్లు కేశినేని నాని వెల్లడించారు. ఓ వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి తనను ఉద్దేశపూర్వకంగానే తిట్టించారంటూ మండిపడ్డారు. చెప్పుతో నన్ను కొడతానని ఆ వ్యక్తి తీవ్ర వ్యాఖ్యలు చేసే సైతం పార్టీ నుంచి కనీసం స్పందన లేదన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం

**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. నిర్మల్, మంచిర్యాల జిల్లాలో ఏసీబీ వరుస దాడులకు అవినీతి చేపలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయి. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ కడెం ఎమ్మార్వో, డీటీ పట్టుబడగా.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో 15 వేల రూపాయల లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయితీ రాజ్ ఏఈ పట్టుబడ్డారు.మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఎంపిడివో కార్యాలయంపై ఏసీబీ అదికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాదితుని వద్ద నుండి 15 వేలు లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయతీ రాజ్ ఏఈ పరంజ్యోతి ఏసీబీ అదికారులకు చిక్కారు. ఏఈ పాత పనికి బిల్లు కోసం లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో ఏఈ పెర్కపల్లి పంచాయతీ సెక్రెటరీ వీరబాబు ద్వారా రూ. 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. ఏఈ పరం జ్యోతి, పెర్కపల్లి పంచాయతీ కార్యదర్శి వీర బాబును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.అటు నిర్మల్ జిల్లాలోను ఇద్దరు అవినీతి అదికారులు ఏసీబీకి చిక్కారు. కడెం ఎమ్మార్వో కార్యలయంలో ఓ రైతు వద్ద నుండి 9 వేల రూపాయల లంచం తీసుకుండగా తహసీల్దార్ రాజేశ్వరితో పాటు డీటీ చిన్నయ్య ఏసీబీ అదికారులకు దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి వెల్లడించిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా కడెం మండలం కొత్త మద్ది పడగా గ్రామానికి చెందిన లాసెట్టి రాజన్న చెందిన 24 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయడానికి 15 వేలు ఎమ్మార్వో రాజేశ్వరీ డిమాండ్ చేయగా.. బాదితుడు ఏసీబీ అదికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అదికారులు.. డిప్యూటీ ఎమ్మార్వో చిన్నయ్య బాదితుడి వద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. నిందితులను కరీంనగర్ ఏసీబీ కోర్ట్ లో రిమాండ్ చేస్తామని తెలిపారు.

# ఫిబ్రవరి 1న బడ్జెట్...

**న్యూఢిల్లీ :** ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ని ప్రవేశపెట్టనున్నారు. జనవరి 31వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యే ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. మహిళా రైతులకు పీఎం కిసాన్ సమ్మతి నిధి కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేయనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న బడ్జెట్ కావడం వల్ల ఆసక్తి మరింత పెరిగింది. అయితే..ఈ సారి మహిళా రైతులకు కేంద్ర శుభవార్త చెప్పనుందని తెలుస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన పద్దు ప్రవేశపెట్టినప్పుడే ఈ విషయంలో స్పష్టత రానుంది. మహిళా రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి కింద అందించే కేటాయింపులను రూ.12000 వేల కోట్లకు పెంచనున్నట్టు సమాచారం. మధ్యంతర బడ్జెట్‌లో ఈ మేరకు కేటాయింపులు జరిగితే...మహిళా రైతులను ప్రోత్సహించినట్టవుతుందని కేంద్రం భావిస్తోంది. పైగా...ఈ లబ్ధి పొందితే ఆ మహిళలంతా బీజేపీవైపే మొగ్గు చూపే అవకాశముంటుంది. దీంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్రం కేటాయింపులను మరింత పెంచనున్నట్టు తెలుస్తోంది. 2047 నాటికి భారత్‌ని 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఇప్పటికే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇక ఆదాయపు పన్ను విషయంలో పెద్దగా ఏమీ మార్పులు ఉండకపోవచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం.!.

**– పోలీసు శాఖ సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణ కు సహకరించాలి**
**– అనుమానిత వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**– జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల :** సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు..ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీసన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మరనీ చేశామని, ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ సూచించారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల శాఖ సూచనలు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవడం క్షేమం లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు..ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నా రు.మెయిన్ డోర్ కు తాళం వేసి వెళ్ళేటప్పుడు ఆ తాళం కనిపించకుండా డోర్ కర్టెన్స్ కట్టాలని సూచించారు.వీలైతే హోం అలారం సిస్టం ను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందన్నారు.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదని చెప్పారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలన్నారు..గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని చెప్పారు.ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలని ,వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని,అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా ప్రజలకు తగు సూచనలు చేశారు..

# యూపీలో భద్రత కట్టుదిట్టం

**లక్నో :** అయోధ్య ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. యూపీలోని 7 జిల్లాల్లో సెక్యూరిటీ అలెర్ట్ ప్రకటించారు. నేపాల్‌తో సరిహద్దు పంచుకునే ప్రాంతాల్లోనూ అప్రమత్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. అందుకే భద్రతా లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా మరింత పెంచారు. స్మగ్లింగ్ జరగకుండా అడ్డుకోనున్నారు. కొన్ని చోట్ల పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా వెంటనే అలెర్ట్ అయ్యేందుకు వీటిని వినియోగించనున్నారు. ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు స్వయంగా అన్ని ప్రాంతాలనూ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్ నేపాల్ సరిహద్దు వద్ద పహారా కాసేశసాస్త్రతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వీళ్లతో పాటు యూపీ పోలీసులు భద్రతకు సహకరించనున్నారు. నేపాల్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆరు జిల్లాలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. పిలిబిట్, లఖింపుర్ ఖేరి, బహ్రెయిచ్, శ్రావస్తి సహా మరి కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో భద్రత పెంచనున్నారు. ఇప్పటికే రంగంలోకి దిగింది. అయోధ్య ఎయిర్‌పోర్ట్ వద్ద 150 మంది సిబ్బంది పహారా కాస్తోంది. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అయోధ్యకు చేరుకోనున్నారు. ఈ క్రమంలోనే చీఫ్ బదరుద్దీన్ అజ్మల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నెల రోజుల పాటు ముస్లింలు ఎవరూ రైళ్లలో ప్రయాణించొద్దని పిలుపునిచ్చారు. ముస్లింలపై దాడులు జరిగే ప్రమాదముందని హెచ్చరించారు.

అలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే రైలు ప్రయాణాన్ని మానుకోవడమే మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమానికి కనీసం 60 వేల మంది తరలి వస్తారని అంచనా. ప్రధాని మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే అజ్మల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అసోంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. జనవరి 20-25 వరకూ ముస్లింలు అంతా బయటకు రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు."వాళ్లు (బీజేపీని ఉద్దేశిస్తూ) స్పెషల్ ట్రైన్స్ బుక్ చేసుకున్నారు. బస్సులూ బుక్ అయ్యాయి. రామ మందిర ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తుల్ని తరలిస్తున్నారు. జనవరి 20-25 వరకూ ముస్లింలు రైళ్లు, బస్‌లలో ప్రయాణించకపోవడమే మంచిదిదేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయోధ్య పట్టణానికి పోటెత్తనున్నారు. యూపీ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకూ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. రామ మందిరం తెరుచున్న తరవాత 100 రోజుల పాటు దేశంలోని పలు చోట్ల నుంచి 1000 రైళ్లు ప్రత్యేకంగా నడపనున్నట్టు వెల్లడించింది.

# తిరుమలకు రానున్న ఆర్కియాలజీ బృందం

**తిరుమల** తిరుమలలో పురాతన మండపాల విషయంలో.. టీటీడీ విజ్ఞప్తికి కేంద్ర ఆర్కియాలజీ శాఖ సానుకూలంగా స్పందించింది. అలిపిరి దగ్గర ఉన్న పాదాల మండపం, తిరుమల పుష్కరిణి వద్ద ఉన్న అస్నిక మండపం శిథిలావస్థలో ఉండడంతో పున:నిర్మించాలని టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. పురాతన కట్టడాలు కావడంతో ఆర్కియాలజీ అధికార్ల దృష్టికి తీసుకువెళ్లారు టీటీడీ ఈవో ధర్మారెడ్డి. కట్టడాలు కూలిపోయే ప్రమాదం ఉండడంతో కేంద్ర సాంస్కృతిక శాఖ అడిషనల్ సెక్రటరి రంజన్ చోప్రా దృష్టికి తీసుకెళ్లారు. కట్టడాల పున:నిర్మాణంపై నిభందనల మేరకు సూచనలు చేయాలని ప్రధానంగా కోరారు.తిరుమలలో కట్టడాలను టీటీడీ పున:నిర్మించేందుకు సూచనలు చేసేందుకు ఆర్కియాలజీ శాఖ కమిటిని ఏర్పాటు చేసింది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు సర్కిల్స్‌కి చెందిన అధికార్లతో కమిటి ఏర్పాటు చేశారు. ఈనెల 17, 18వ తేదీలలో ఈ మండపాలను పరిశీలించి టీటీడీకి కమిటీ సూచనలు చేయనుంది. ఆ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెబుతోంది టీటీడీ.

# శ్రీవారికి వెండి గంగాళనమిచ్చిన భక్తుడు

**తిరుమల** తిరుమల శ్రీవారిని నిత్యం నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. వడ్డీకాసులవాడు కావడంతో.. భక్తులు దర్శనం తర్వాత స్వామివారికి హుండీలో తమస్థాయికి తగినంత చెల్లించుకుని మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. అయితే కొందరు భక్తులు మాత్రం ప్రతి ఏటా ఆనవాయితీగా కానుకల్ని చెల్లిస్తుంటారు. అనంతపురం జిల్లా కంసంపల్లెకు చెందిన ఎంజీ రెడ్డి శ్రీవారి భక్తుడు. అందుకే ఏటా కుటుంబంతో కలిసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు.ఎంజీ రెడ్డి శ్రీవారికి మొక్కుకున్న తర్వాత తన కోరిక నెరవేరిందని చెబుతున్నారు. అప్పటి నుంచి ప్రతిఏటా తన బరువుకు సమానస్థాయిలో శ్రీవారికి కానుకలు సమర్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. కేజీ బరువుకు నూరుగ్రాముల వెండి నాణెల చొప్పున ఆభరణాలు తయారుచేయించి టీటీడీకి అందిస్తున్నారు ఎంజీ రెడ్డి. గురువారం కూడా ఓ వెండిగంగాళాన్ని శ్రీవారికి సమర్పించారు ఎంజీ రెడ్డి.ఎంజీ రెడ్డి కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం దాదాపు ఏడుకేజీల బరువైన వెండి గంగాళాన్ని టీటీడీ అధికారులు అందజేశారు. ఈ గంగాళాన్ని తయారు చేసి విరాళంగా ఇవ్వడం ఆనవాయితీని పాటిస్తున్నట్లు తెలిపారు. తాను ప్రతి ఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఎంజీ రెడ్డి మాత్రమే కాదు.. చాలామంది భక్తులు ప్రతి ఏటా ఇలా కానుకల్ని అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. కొందరు వెండి, బంగారం రూపంలో అందజేస్తుంటే.. మరికొందరు మాత్రం టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తుంటారు.

# సీమ నీటివిషయంలో వైకాపా విఫలం

**అనంతపురం** రాష్ట్ర ప్రయోజనాల కాపాడటంలోనూ, రాయలసీమకు నీటి వనరులను కల్పించడంలో జగన్ ఘోర వైఫల్యం చెందారని టీడీపీ నేత కాల్వ శ్రీనివాసులు ఫైర్ అయ్యారు.ఎవరూ ఊహించని నష్టం రాయలసీమకు జగన్ పాలనలో జరుగుతోందన్నారు. కృష్ణా జలాల విషయంలో నష్టం వాటిల్లుతోందని తెలిపారు. జగన్ వల్ల బ్రిజేష్ కుమార్ తీర్పులో ఎక్కువ నష్టం జరిగే ప్రమాదం వచ్చిందని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి మరణ శాసనం రాస్తే... ఇవాళ జగన్ లాలూచీ కారణంగా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ హక్కులు కాలరాయబడుతున్నాయన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై

# అవగాహన కల్పించాలి

**హైదరాబాద్** ట్రాఫిక్ ఫరిస్తే ఫెలిసిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా పలువురు ట్రాఫిక్ వాలైంటీర్స్ కి సర్టిఫికేట్ తో పాటు జ్ఞాపికలను హైదరాబాద్ సిపి కొత్తకోట శ్రీనివాస రెడ్డి అందచేసారు.
సీపీ మాట్లాడుతూ మిగిలిన మెట్రో సిటీలో ఎలా ట్రాఫిక్ ఉందో ఇక్కడ కూడా అలానే ఉంది.కానీ కొన్ని ఇతర ట్రాఫిక్ సమస్యలు హైదరాబాద్ లో ఉన్నాయి... రోడ్స్ ఇరుకుగా ఉండటం కారణం. ఇక్కడ ట్రాఫిక్ సిబ్బందికి 30% అదనంగా అలవెన్స్ ఇవ్వడం అనేది మంచి పరిణామం... వేరే రాష్ట్రాలలో ట్రాఫిక్ సిబ్బందికి అదనపు అలవెన్స్ ఇవ్వడం లేదని అన్నారు. ట్రాఫిక్ అనేది ఆగకుండా ఎల్లప్పుడూ కదులుతూనే ఉంటే ట్రాఫిక్ సమస్య అనేది తగ్గుతుంది. వేరే డిపార్ట్మెంట్ వాళ్ళు చేసిన తప్పుల వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడితే, దానిని ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నం అవుతున్నాం. తప్పు చేసిన వారికి చలాన్ వేయడం ఒకటే కాకుండా ట్రాఫిక్ నీ కంట్రోల్ చేయడం ముఖ్యం. చాలా మంది ట్రాఫిక్ సిబ్బంది డ్యూటీ లో ఫీల్డ్ లో తిరుగుతూనే వాహనంలో భోజనం చేస్తున్నారని అన్నారు.పీక్ అవర్ లో ఛలాన్ వేస్తూ వాహనాలను ఆపడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది... అలా చేయకుండా, పీక్ అవర్స్ లో ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నం అవ్వాలి. ట్రాఫిక్ అనేది కొంత అవగాహన వల్ల, ఎక్కువ శాతం వాహనదారుల విజ్ఞత మీద ఆధారపడి ఉంటుంది. వాహనదారుల ట్రాఫిక్ మూవ్ అయ్యే టైం లో పద్ధతిగా వెళ్ళాలి. అన్ని విద్యాలయాలను ఇన్వాల్వ్ చేసి, ముఖ్యంగా పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కల్పించాలి.ట్రాఫిక్ ఫరిస్తే ( వాలంటీర్స్ ) లుగా ఉండటానికి ఇంకా చాలా మంది ముందుకు రావాలి... వారి అవసరం సిటీలో ఎంతగానో ఉందని అన్నారు.విద్యార్థులలో ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించి వాటింపైన విద్యాలయాలలో క్విజ్ లాంటి కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం చేయాలి. కార్ పూలింగ్ అనేది వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. వేరే సిటిలతో పోల్చి చూస్తే కార్ పూలింగ్ అనేది ఇక్కడ తక్కువ వినియోగిస్తున్నారు. హైదరాబాద్ సిటీ ఎంతో అందమైనది, ఐ.టి. కి క్యాపిటల్ ల చెప్పుకోదగిన సిటీ... కానీ ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని అన్నారు.

# వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**– ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**– కలెక్టరేట్ లో వడ్డే ఓబన్న 217 వ జయంతి**

**జగిత్యాల** స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలని ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రోజున వడ్డే ఓబన్న 217 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మొట్టమొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1807 జనవరి 11 న కర్నూల్ లో జన్మించిన ఆయన పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. ఒడ్డెర కులస్తులకోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రాష్ట్రంలో నివసిస్తున్న ఒడ్డెర కులస్తుల కష్ట సుఖాలు పరిశీలించి వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి సహకారం అందజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఒడ్డెర కుటుంబాల్లోని భార్యాభర్తలు కష్టపడి జీవితం సాగించేవారని అన్నారు. ఒద్దెరాలను ఎస్టి జాబితాలో చేర్పించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తిసుకువస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. జిల్లాలోని ఒడ్డెర కులస్తులకు సహకారం అందిస్తామని తెలిపారు. పేదల సంక్షేమం, జిల్లా సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఆనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో చరిత్ర సృష్టించిన ఓబన్న చరిత్ర ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. కష్టాలనే నమ్ముకున్న ఒడ్డెర కుటుంబాలను ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు.ఆనంతరంజగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గొప్పవారిని స్మరించుకొని స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. వడ్డే కులస్తుల సామజిక ఆర్థిక స్థితిగతులు పెంపొందించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.ఆనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ మహోన్నతులు, స్వాతంత్ర్య సమరయోధులు జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని, వడ్డెర ఓబన్న జయంతి వేడుకను మొట్ట మొదటి సారిగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. వడ్డేరులు కష్టపడేతత్వం ఉందని, స్వతంత్ర జీవులని, ఓర్పు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.ఆనంతరం ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలయ్య మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో పుటిన ఓబన్న ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, శిస్తుల వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన రాయి కొట్టడం ఒడ్డెర కులస్తుల జీవనోపాధి అని అన్నారు. కష్టార్జితంతోనే జీవనం సాగిస్తారని అన్నారు. ఆధునిక యోగంలో క్రషర్స్ రావడంతో జీవనోపాధి కష్టతరంగా మారిందని అన్నారు. ప్రభుత్వాలు ఒడ్డెర కులస్తులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. అలాగే ఎస్టి జాబితాలో ఒడ్డెర కులస్తులను చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ అధికారి సాయిబాబా, మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, బి.సి, ఒడ్డెర కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సహా ఉత్తర భారతాన్ని వణికించిన భూకంపం

భూమి కంపించింది. ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో సుమారు 30 సెకన్లపాటు భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. భూ ప్రకంపనల ధాటికి తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూ కంపం ధాటికి ఇళ్లు, కార్యాలయాల్లోని ఫ్యాన్లు, ఇతర వస్తువులు ఊగినట్లు జనం తెలిపారు. వాటికి సంబంధించిన వీడియోలను తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. దీంతోపాటు జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లా, దక్షిణ పీర్ పంజాల్ ప్రాంతాల్లోనూ భూ కంపం తీవ్రత కనిపించినట్లు అక్కడి వారు తెలిపారు. భూ ప్రకంపనల ధాటికి జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడినట్లు చెప్పారు. ఆఫ్ఘనిస్థాన్‌లో 6.1 తీవ్రతో సంభవించిన భూకంపం ధాటికి పాకిస్థాన్‌లో కూడా భూమి కంపించినట్లు పాక్ నేషనల్ మీడియా జియో న్యూస్ వెల్లడించింది. లాహోర్, ఇస్లామాబాద్, ఖైబర్ ఫఖ్తున్ఖ్వా సహా పలు ప్రావిన్స్‌లలో భూ ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది. బుధవారం కూడా కూడా అఫ్గానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూమి కంపించింది. సాధారణంగా ఆసియా ఖండంలో భూకంపాలు అధికంగా వస్తుంటాయి. మరీ ముఖ్యంగా హిమాలయ పర్వత ప్రాంతాలైన భారత్‌లోని జమ్మూ కాశ్మీర్, పాకిస్థాన్, ఆఫ?నిస్థాన్, తజకిస్థాన్‌లు హిండ్ కుష్ హిమాలయాన్ జోన్‌కు చుట్టుపక్కల వీటి కేంద్రాలు ఉంటాయి. దీంతో ప్రపంచంలోనే అత్యధిక భూకంపాలు నమోదయ్యే జోన్ల జాబితాలో ఇది కూడా ఒకటి. భారత ఉపఖండ భూ ఫలకం యూరేషియా ఫలకంతో ఢీకొనడమే దీనికి ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు తెలిపారు.

# రాజకీయ వివాదాలు కొనితెచ్చుకుంటున్న సీఎం.?

ప్రజాభిప్రాయ సేకరణ, ముందస్తు కసరత్తు లేకుండా హడావిడిగా నిర్ణయాలు తీసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. తొలుత 31 జిల్లాలను ఏర్పాటు చేసిన కేసీఆర్ అనంతరం సమ్మక్క ములుగు, నారాయణపేట జిల్లాలను ప్రకటించారు.

## అన్ని జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్ల నిర్మాణం

కొత్త జిల్లాలకు సమీకృత కలెక్టరేట్ భవనాలను నిర్మించింది. అయితే బీఆర్ఎస్ నేతలు తమ భూములకు సమీపంలోని ప్రాంతాల్లో కలెక్టరేట్లను కట్టించుకుని తమ భూముల విలువ పెంచుకునేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు వచ్చాయి. సహజంగానే కొత్త కలెక్టరేట్ల సమీపంలోని భూముల ధరలు అమాంతం పెరిగాయి. అయితే 33 జిల్లాలకు తగ్గ అధికారుల, ఉద్యోగస్తులు, సిబ్బంది నియామకం మాత్రం కొత్తగా చేపట్టలేదు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కలెక్టర్లు, ఎస్పీల హోదాలు కార్యక్షేత్రంలో ఆర్డీవోలు, డిఎస్పీల స్థాయి దిగజారిపోయిందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఉద్యోగ స్కేల్ ప్రకారం వారికి ఉండే హోదా పక్కన పెడితే పాలనాపరంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఆర్డీవో స్థాయికి, ఆర్డీవో ఎమ్మార్వో స్థాయికి, ఎమ్మార్వో వీఆర్వో స్థాయికి పడిపోయారు. ఎస్పీలు డీఎస్పీల స్థాయికి, డీఎస్పీలు సీఐల స్థాయికి పడిపోయారు.

## ప్రభావాన్ని కోల్పోయిన జిల్లా పరిషత్‌లు

జిల్లా పరిషత్తులు తమ ప్రాభవాన్ని కోల్పోయాయి. అసెంబ్లీ తరహాలో సాగాల్సిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశాలు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాలను తలపించాయి. ఇక మండల పరిషత్తు సమావేశాలు, గ్రామపంచాయతీ సమావేశాల పరిస్థితిని ఊహించుకోవచ్చు. తండాల్లోని గ్రామపంచాయతీల్లో కొన్నిచోట్ల బోర్డులకు సైతం దిక్కులేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం ద్వారా జనాభాను అనుసరించి వచ్చే నిధులతో కనీస అభివృద్ధి పనులకు సరిపోని పరిస్థితి ఉంది. ఈ సమస్యలన్నింటికీ మరోసారి పునర్వ్యవస్థీకరణతో సరి చేయాలని సీఎం రేవంత్ అనుకుంటున్నారు.

## రాజకీయ ఉద్యమాలు రావడం ఖాయం - రేవంత్ ఎదుర్కొంటారా.?

జిల్లాల ను ముట్టుకుంటే రాజకీయ ఉద్యమాలు వస్తాయి. ఇప్పటికే వ్యవస్థీకృతమైన జిల్లాలను, మండలాలను గందరగోళపరిచి, పరిపాలనను అస్తవ్యస్తం చేయడమేనని బీఆర్ఎస్ విమర్శిస్తున్నది. ఇలా చేస్తే ప్రజలు ఊరుకుంటారా అని కేటీఆర్ ముందే హెచ్చరించారు. గతంలో కలెక్టర్లను, ఎస్పీలను కలవాలంటే వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేదని, ఇప్పుడు దగ్గరలోనే కొత్త జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఉండటంతో తమ పనులు సులభంగా చేసుకోగలుగుతున్నామని ప్రజలు భావిస్తున్నారనేది అంటున్నారు. ఏర్పాటైన జిల్లాలను మళ్లీ రద్దు చేస్తే అక్కడి ప్రజలు ఊరుకుంటారా.? అన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా అనేక ప్రాంతాల ప్రజలు తమకు జిల్లా కావాలంటూ రోడ్డు ఎక్కారు. కొన్నిచోట్ల నెలల తరబడి నిరసనలు కొనసాగాయి. గతంలో తాము పోరాడి సాధించుకున్న జిల్లాలు, మండలాలను రద్దు చేస్తే ప్రజలు ఎలా స్వీకరిస్తారన్నది రేవంత్ సర్కారుకు గట్టి సవాలుగా మారుతుంది. దీన్ని ఎలా అధిగమిస్తారన్నది కీలకం.

# సోనియా మా కోరిక మన్నిస్తారనే అనుకుంటున్నాం

విజయం కోసం చేయాల్సిన భవిష్యత్తు కార్యక్రమాల వ్యూహ రచనపై గురువారం సమావేశంలో అధిష్ఠానం దిశా నిర్దేశం చేశారని భట్టి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలవడానికి వ్యూహ రచన, ప్రణాళికలు చేయడానికి కావలసిన సూచనలు అధిష్ఠానం చేసిందని అన్నారు. అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పని చేస్తామని చెప్పారు. "తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించి అధికారం ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో గెలిపిస్తారు. దేశ సంపద వనరులు దేశానికి ఉండాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. ప్రజల ఆస్తులు ప్రజలకే, దేశానికి ఉండాలి. దేశానికి సంబంధించిన ఆస్తులు దేశానికి ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రజల ఆస్తులు దేశ వనరులను కొద్ది మంది పారిశ్రామికవేత్తలకు అమ్మకానికి పెట్టి దారాదత్తం చేసే రాజకీయ పార్టీలకు ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరు. లోక్ సభ ఎన్నికల్లో ఇదే తీర్పు వస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ అంటే రాష్ట్ర ప్రజలకు అపరిమితమైన ప్రేమ, గౌరవం ఉంది. స్వరాష్ట్రం కావాలనే దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను నిజం చేసిన సోనియా గాంధీ తెలంగాణ నుంచి లోక్ సభకు పోటీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నుంచి ఏకగ్రీవంగా తీర్మానం చేసి అభ్యర్థించాం. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కోరికను సోనియా గాంధీ మన్నిస్తారని ఆశిస్తున్నాం" అని భట్టి విక్రమార్క అన్నారు.

# తెలంగాణలో 'గూగుల్' పెట్టుబడులు

రాష్ట్రంలో పెట్టుబడులపై కూడా దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పలు దిగ్గజ సంస్థలు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలోనే దిగ్గజ సెర్చ్ ఇంజిన్ ప్లాట్‌ఫాం గూగుల్‌కు చెందిన ప్రతినిధులు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. గూగుల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట తమ ప్రతినిధులతో కలిసి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పెట్టుబడులపై గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుందని వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో తెలంగాణ కోసం డిజిటలైజేషన్ అజెండాను అభివృద్ధి చేయడంలో భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ వివిధ రంగాల్లో పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. మరోవైపు తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చేందుకు నాణ్యమైన సేవలను అందించేందుకు లోతైన సాంకేతికత, నైపుణ్యం తమ దగ్గర ఉందని సీఎం రేవంత్ రెడ్డికి చంద్ర శేఖర్ వివరించారు. కాగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి రహదారి భద్రతను మెరుగుపర్చాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణి బయటపడింది

రామాలయ అక్షింతలు పంపిణీ చేస్తుంటే సికింద్రాబాద్ పోలీసులు కేసు నమోదు చేయడం ఏంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. 'పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏంటి.? కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నొప్పి ఏంటి.?' అని నిలదీశారు. వారం రోజుల తర్వాత ఎవరి ఒత్తిడితో కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామ మందిర నిర్మాణంలో సుప్రీం కోర్టు ఆదేశాలను పాటిస్తున్నామని స్పష్టం చేశారు. 'రాహుల్ గాంధీ యాత్రను అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు.

ఆయన తిరగాలనుకుంటే చైనా బార్డర్, పాకిస్థాన్ బార్డర్, గోవా బీచ్ లో తిరగమనండి. ఎవరు వద్దన్నారు.?' అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ముందుంది ముసళ్ల పండుగ అని అన్నారు. అటు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సైతం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం బీజేపీ కార్యక్రమం కాదని దీన్ని రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదని అన్నారు. రాష్ట్రంలో యువతను డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారుస్తున్నారని మద్యం ద్వారా సర్కారు ఏటా రూ.40 వేల కోట్లు ఆర్జిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ చెప్పిందని ఇప్పుడు దానిపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు.? అని ప్రశ్నించారు. కేవలం మేడిగడ్డపైనే జ్యుడీషియల్ విచారణ అంటున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ నేతల తీరు బీఆర్ఎస్ నేతల అవినీతిని దాచి పెట్టేలా ఉందని ఆరోపించారు.

# చంద్రబాబు కొత్త లెక్కలు

సంక్రాంతి వేళ అభ్యర్దుల తొలి జాబితా విడుదలకు చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 20-25 మందితో కూడిన తొలి జాబితా విడుదల చేయాలని భావిస్తోంది. తొలి జాబితాలో పెద్దగా సంచలనాలేవీ ఉండవని సమాచారం. ఇప్పటికే సిట్టింగ్ లకు తిరిగి సీట్లు ఖాయమని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, జగన్ సామాజిక లెక్కలు..ఎంపికను పరిగణలోకి తీసుకుంటున్నారు. మరోసారి మార్పు అవసరం లేని నియోజకవర్గాల అభ్యర్దులను తొలి జాబితాలో ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.

## తొలి జాబితా సిద్ధం

తొలి జాబితాతో కుప్పం- చంద్రబాబు, మంగళగిరి -లోకేశ్, టెక్కలి - అచ్చెన్నాయుడు తో పాటుగా మూడు ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన వారికి ఉండేలా ఈ జాబితా కూర్పు ఉండనుంది. అంతర్గత కసరత్తు పూర్తయిన తర్వాత కొన్ని నియోజకవర్గాలపై ఆ పార్టీ నాయకత్వం ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతోంది. ఐవీఆర్ఎస్ విధానంలో ఆయా నియోజకవర్గాల్లో ఫోన్ సర్వే చేస్తున్నారు. పార్టీ సభ్యులతో ఒక సర్వే, సాధారణ ప్రజలతో మరో సర్వే చేస్తున్నారు. కనిగిరికి ఉగ్ర నరసింహారెడ్డి, తిరువూరుకు శ్యావల దేవదత్, ఆచంటకు పితాని సత్యనారాయణ, ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ, బొబ్బిలికి బేబి నాయన, తునికి యనమల దివ్య, వెంకటగిరిలో కురుగుండ్ల రామకృష్ణ, గుడివాడ- వెనిగళ్ల రాము, గంగాధర నెల్లూరుకు డాక్టర్ థామస్ పేర్లు ఇప్పటికే ఖరారయ్యాయి.

## మార్పులు - చేర్పులు

కమలాపురం -పుత్తా నరసింహారెడ్డి, అరకు- దన్ను దొర, మండపేట- వేగుళ్ల జోగేశ్వరరావు, పీలేరు- నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, ఉరవకొండ- పయ్యావుల కేశవ్, కోవూరు- పోలంరెడ్డి దినేశ్ రెడ్డి, పత్తికొండ- కేఈ శ్యాంబాబు, గోపాలపురం - మద్దిపాటి వెంకటరాజు, పొన్నూరు- ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాడుగుల - పీవీజీ కుమార్, ఉంగుటూరు - గన్ని వీరాంజనేయులు, చీరాల- కొండయ్య యాదవ్ ఇన్‌చార్జులుగా ఉన్నారు. వీటిలో గోపాలపురంలో వెంకటరాజును ఆ నియోజకవర్గంలో ఒక వర్గం గట్టిగా వ్యతిరేకిస్తోంది. చీరాలలో కొండయ్య యాదవ్ విషయంలో కొందరు నేతలు అసంతృప్తిగా ఉన్నారు. మాడుగుల సీటు విషయంలో కుమార్‌కు మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, ఎన్నారై పైలా ప్రసాదరావు నుంచి పోటీ ఉంది. దీంతో, చంద్రబాబు అభ్యర్దుల ఎంపికలో లెక్కలు ఎలా ఉంటాయనే ఉత్కంఠ పార్టీ టికెట్ ఆశిస్తున్న వారిలో ఉత్కంఠ పెంచుతోంది.

# జగనన్న తోడు పథకం దేశానికే ఆదర్శం

నాలుగున్నరేళ్లలో గొప్ప అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా ప్రజలకు మంచి చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.

## 'జగనన్న తోడు' అంటే.?

రాష్ట్రంలో నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు వారి కాళ్ల మీద నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణాన్ని సున్నా వడ్డీకే ఇస్తుంది. రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1000 చొప్పున జోడిస్తూ రూ.13 వేల వరకూ వడ్డీ లేని రుణాన్ని అందిస్తున్నారు. 8వ విడతగా రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటి వరకూ వడ్డీ లేని రుణాలు రూ.3,373.73 కోట్లు అందించారు. 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న వారు, తోపుడు బండ్లపై కూరగాయలు, పండ్లు, టిఫిన్స్ అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు, సైకిల్, మోటార్ సైకిళ్లు, ఆటోలపై వ్యాపారాలు చేసుకునే వారు, చేనేత, సంప్రదాయ చేతి వృత్తుల కళాకారులకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నారు.

## జిన్‌పింగ్‌తో మాల్దీవ్స్ అధ్యక్షుడి భేటీ

ముయిజూని సాదరంగా స్వాగతించారు జిన్‌పింగ్. "నా పాత మిత్రుడు" అని చాలా ఆప్యాయంగా పలకరించారని స్థానిక మీడియా వెల్లడించింది. ఇప్పటి వరకూ మైత్రి కొనసాగినప్పటికీ ఇకపై ఈ బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని జిన్‌పింగ్ ఆసక్తి చూపిస్తున్నారట. జనవరి 9వ తేదీ రాత్రి ముయిజూ చైనాకి చేరుకున్నారు. రెడ్‌కార్పెట్ వేసి గన్ సెల్యూట్‌తో చాలా ఘనంగా ఆహ్వానించింది చైనా. అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆయనకు వెల్‌కమ్ చెప్పారు.

## చైనా టూరిస్ట్‌ల కోసం..

ఇటు భారత్‌తో మాత్రం మైత్రి కొనసాగించేందుకు ముయిజూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. అక్కడి మంత్రులు కొందరు ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మోదీ లక్షద్వీప్ పర్యటనతో మొదలైన వివాదం క్రమంగా పెద్దదైంది. గతేడాది అక్టోబర్‌లో మహమ్మద్ ముయిజూ అధ్యక్ష పదవిని చేపట్టారు. అప్పటి నుంచీ భారత్‌కి దూరంగానే ఉంటున్నారు. మాల్దీవ్స్‌లో భారత సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఓ సారి ఢిల్లీ వచ్చి భేటీ అయ్యారు కూడా. కానీ భారత్ అందుకు అంగీకరించడం లేదు. భారత్‌పై విద్వేషపూరిత ప్రచారం చేయడానికీ ప్రస్తుత ప్రభుత్వం సహకరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొవిడ్‌కి ముందు చైనా నుంచే మాల్దీవ్స్‌కి ఎక్కువగా పర్యాటకులు వెళ్లేవారు. ఈ విషయాన్ని మహమ్మద్ ముయిజూ గుర్తు చేశారు. త్వరలోనే చైనా టూరిస్ట్‌లను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించేలా చర్యలు చేపడతామని హామీ కూడా ఇచ్చారు. పలువురు ఇండియన్ టూరిస్ట్‌లు మాల్దీవ్స్ ట్రిప్‌ని రద్దు చేసుకున్న సమయంలోనే కావాలనే ఈ వ్యాఖ్యలు చేశారు ముయిజూ. మాల్దీవ్స్‌కి పోటీగా లక్షద్వీప్‌ని తీర్చి దిద్దాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. వీలైనంత త్వరగా ఇక్కడ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చూస్తోంది. ప్రస్తుత వివాదం కారణంగా చాలా మంది ఇండియన్స్ మాల్దీవ్స్ ట్రిప్‌ని క్యాన్సిల్ చేసుకున్నారు. ఈ తప్పుని సరిదిద్దుకునేందుకు మాల్దీవ్స్ ప్రయత్నం చేస్తున్నప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గూగుల్ సెర్చ్‌లో లక్షద్వీప్ టాప్‌లోకి వెళ్లిపోయింది. ఇక్కడ టూరిజం రంగాన్ని డెవలప్ చేయడానికి ఇదే సరైన సమయం అని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం ఇక్కడ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏమేం చేయొచ్చో అధికారులు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతానికి లక్షద్వీప్‌లో అగట్టి ద్వీపంలో ఎయిర్ స్ట్రిప్ అందుబాటులో ఉంది. అయితే పెద్ద ఎయిర్‌క్రాఫ్ట్‌లు ల్యాండ్ అయ్యేలా మినికాయ్ ఐల్యాండ్‌లో కొత్తగా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది ప్రభుత్వం.

# వైసీపీ కొత్త ఇంఛార్జిల మూడో జాబితా విడుదల

బుధవారం రోజునే ప్రకటించాల్సి ఉండగా కొందరి విషయంలో స్పష్టత రాకపోవటంతో గురువారంకు వాయిదా పడింది.

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో భేటీ అయిన మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సుదీర్ఘంగా చర్చించి జాబితాను ఫైనల్ చేశారు. ఈ జాబితాలో 21 నియోజకవర్గాలకు సంబంధించి కొత్త ఇంఛార్జులను ప్రకటించారు. పార్లమెంట్ పరిధిలోనూ పలువురికి ఇంఛార్జులుగా అవకాశం కల్పించారు వైఎస్ జగన్. అయితే ఇప్పుడు ప్రకటించే ఇంఛార్జులే ఎన్నికల్లో ఆయా నియోజవర్గాల్లో అభ్యర్థులుగా నిలువనుండగా ఈ జాబితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాగా ఈ జాబితాల్లో కొందరు సిట్టింగులకే మరోసారి అవకాశం కల్పించగా కొన్ని స్థానాల్లో మాత్రం కొత్త అభ్యర్థులను ప్రకటించారు.

## అసెంబ్లీ అభ్యర్థులు వీళ్లే..

- ఇచ్ఛాపురం- పిరియ విజయ
- టెక్కలి- దువ్వాడ శ్రీనివాస్
- చింతలపూడి- కంభం విజయ రాజు
- రాయదుర్గం- మెట్టు గోవింద రెడ్డి
- దర్శి- శివప్రసాద్ రెడ్డి
- పూతలపట్టు- సునీల్ కుమార్
- చిత్తూరు- విజయానందరెడ్డి
- మదనపల్లె- నిస్సార్ అహ్మద్
- రాజంపేట- ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి
- ఆలూరు- విరూపాక్షి
- కోడుమూరు- డాక్టర్ సతీష్
- గూడురు- మేరిగ మురళి
- సత్యవేడు- మద్దిల గురుమూర్తి
- పెనమలూరు- జోగి రమేష్
- పెడన- ఉప్పాల రాము

## ఎంపీ అభ్యర్థులు వీళ్లే..

- విశాఖపట్నం- బొత్స ఝాన్సీ లక్ష్మీ
- ఏలూరు- కారుమూరి సునీల్ కుమార్ యాదవ్
- విజయవాడ- కేశినేని నాని
- తిరుపతి- కోనేటి ఆదిమూలం
- కర్నూలు- గుమ్మనూరి జయరాం
- శ్రీకాకుళం- పేరాడ తిలక్

# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయింది

బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా, ఏనాడు కూడా ప్రజలను లైన్‌లలో నిలబెట్టలేదు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనం, రాజకీయ ప్రచారం గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. ప్రజలు మనల్ని పూర్తిగా తిరస్కరించలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీకి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్ఠంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీకి మనకు తేడా కేవలం 1.85 శాతమేనని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73% జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరి జనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకుపోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# శ్రీశైలయాత్ర గ్రంథం ఆవిష్కరణ

**శ్రీశైలం** కొమ్మంటి అశోక్ కుమార్ వ్రాసిన శ్రీశైలయాత్ర కన్నడ గ్రంథాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజులు ఆవిష్కరించారు. పరిపాలనా భవన కార్యాలయములోని సమావేశమందిరంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమములో పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. నాగలూటి నుంచి శ్రీశైలానికి నడకదారిలో వచ్చే భక్తులకు తగు మార్గదర్శకంగా వీరు ఈ శ్రీశైలయాత్ర గ్రంథాన్ని రచించడం జరిగింది. 2008 సంవత్సరంలో వీరు తెలుగులో రచించిన శ్రీశైల గ్రంథానికి అనువాదంగా ప్రస్తుత కన్నడ గ్రంథం వెలువడింది. ఈ గ్రంథంలో రచయిత శ్రీశైల కాలిబాటలోని నాగలూటి వీరభద్రస్వామి ఆలయం, దామెర్లకుంటు, పెద్దచెరువు, మఠంబాయి, భీమునికొలను, కైలాసద్వారం మొదలైన ప్రదేశాలను ప్రస్తావించారు. సందర్భానుసారంగా ఆయా ఛాయా చిత్రాలను కూడా ఈ గ్రంథంలో ముద్రించారు.

# బయట పడుతున్న బిఆర్ఎస్ నేతల భూ భాగోతాలు

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లాలో బి ఆర్ ఎస్ నాయకుల భూ ఆక్రమాణలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి...తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం చెన్నాపురం గ్రామ సర్వే నంబర్ 12లో కబ్జా చేసి నిజమైన రైతులను భూమి మీదికి రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు...చెన్నాపురం గ్రామ సర్వే నంబర్ 12/ఆ, 12/ఇ/1 లోని పేద మహిళా రైతు కు చెందిన నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేశారు. సుమారు 18 ఏళ్లుగా అనుభవిస్తున్న భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. తనను భూమి మీదికి వెళ్లకుండా పలుమార్లు భూ కబ్జాదారులు అడ్డుకున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని పస్తాల గ్రామానికి చెందిన మహిళా రైతు ఇందిరమ్మ ఆవేదన వ్యక్తం చేస్తోంది. పస్తాలకు చెందిన కట్ల పెద్ద సోమయ్య, కేసగాని అంజయ్య,కడారి వీరస్వామి..సర్పంచ్ కొడుకు అశోక్ ముఠాగా భూ దందా కొనసాగిస్తున్నారు.. కడారి వీరస్వామి నకిలీ కాగితాలు సృష్టించి సాదాబైనా ద్వారా తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఇరుపక్షాలకు నోటీసులు ఇచ్చిన తహశీల్దార్ బాధితుల మొరను పట్టించుకోవడం లేదు. తహశీల్దార్ విచారణలో తాము భూములను విక్రయించలేదని, అక్రమంగా కాగితాలు సృష్టించారని చెప్పినా పట్టించుకోలేదని బాధితురాలు ఆందోళన వ్యక్తం చేస్తోంది. భూ కబ్జాదారులు అప్పటి అధికార పార్టీ నాయకులు కావడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని బాధితురాలు చెబుతోంది. స్థానిక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అనుచరులమని చెప్పుకుంటూ భూ ఆక్రమణలకు పాల్పడ్డారు భూములను సాగుచేయడానికి వెళ్లకుండా దాడులకు దిగుతూ అడ్డుకుంటున్నారు. భూముల జోలికి వస్తే చంపేస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినా, సివిల్ తగాదా అని దాట వేస్తున్నారు. కోర్టు రెఫర్ కేసు వేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని బాధిత మహిళా రైతు కన్నీటిపర్యంతమైంది. మహిళనైన నన్ను మానసికంగా, తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నా పట్టించుకోవడం లేదని బాధిత మహిళ ఇందిరమ్మ వాపోతోంది. తనకు తన కుటుంబానికి భూకబ్జాదారులతో ప్రాణభయం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోని, న్యాయం చేయాలని బాధితురాలు కోరుతోంది.

# పోలీస్స్టేషన్‌లోనే మహిళలు సిగపట్లు


**ఖమ్మం** పోలీస్టేషన్ లోనే మహిళలు సిగపట్లు పట్టుకొని కొట్లాడుకున్న సంఘటన ఖమ్మం పట్టణంలో జరిగింది. ఖమ్మం నగరంలో భార్యాభర్తల కేసు విషయంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఇరువర్గాలకు సంబంధించిన బంధువులు స్టేషన్లోనే ఒకరిపై ఒకరు చెప్పులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటన విస్మయానికి గురిచేసింది. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ లేకపోవడంతో అక్కడకు వచ్చిన ఇరు వర్గాలను మాట్లాడుకోమని స్టేషన్ సిబ్బంది చెప్పడంతో పక్కకు వెళ్లి ఒకరిపై ఒకరు తీవ్ర దూషణలు చేసుకోవడంతో ఒక్కసారిగా గొడవ చెలరేగింది. ఒక్కసారిగా చలరేగిన ఈ ఘటనతో రణరంగాన్ని తలపించింది. స్టేషన్లో ఏదో జరుగుతున్నట్లు చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. దీనితో అక్కడున్న మహిళా కానిస్టేబుల్ లు ఇరువర్గాల బంధువులను హెచ్చరించి అక్కడి నుంచి పంపివేశారు.

# ఎన్టీఆర్2వైయస్సార్ మన ఊరు మన సంక్రాంతి సంబరాలు ప్రారంభం

- **వృషభరాజాలకు పూజా కార్యక్రమాలు**
- **ఎడ్ల బండలాగుడు ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని**

గుడివాడ: ఎమ్మెల్యే కొడాలి నాని–చిన్ని సోదరుల ఆధ్వర్యంలో గుడివాడలో ఎన్టీఆర్ టూ వైయస్సార్ మన ఊరు మన సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. కే కన్వెన్షన్ ప్రాంగణంలో వృషభరాజాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, చర్నాకోల్ తిప్పుతూ జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. తొలి రోజు రెండు పళ్ళ విభాగంలో జరిగిన ప్రదర్శనలో పలు రాష్ట్రాలకు చెందిన ఎడ్ల జతలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా సంక్రాంతి పండుగలు జరుపుకుంటారన్నారు. గ్రామాల్లో రైతులు ఎంతో వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగల్లో, ఎక్కడ నివసిస్తున్న కుటుంబాలతో పాటు స్వగ్రామాలకు చేరుకొని పండుగలో పాల్గొంటారని ఎమ్మెల్యే కోడాలి నాని అన్నారు. పండుగలను పురస్కరించుకొని ఒంగోలు జాతి బల ప్రదర్శనలు, కోడి పందాలు, ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనవాయితీ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఎమ్మెల్యే కొడాలి నాని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు ఎమ్మెల్యే కొడాలి నాని జ్ఞాపికలు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్,పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, గుడివాడ ఎంపీపీ గద్దె పుష్ప రాణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి చంటి,గాదిరెడ్డి రామలింగారెడ్డి, మొండ్రు వెంకటేశ్వరరావు, కందుల నాగరాజు, కొంకితల ఆంజనేయ ప్రసాద్,చందు రెడ్డి, గిరిబాబాయ్, గుడ్లవల్లేరు మండల యూత్ అధ్యక్షుడు గుదేరవి, సోషల్ మీడియా కన్వీనర్ తోట రాజేష్ , చింతాడ నాగూర్,ఎన్టీఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాలడుగు రాంప్రసాద్, గుడ్లవల్లేరు బాబ్జి,బాను, ప్రదర్శనల రిఫరీ రాధకృష్ణ ప్రసాద్,నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విజువల్ వండర్‌గా హను-మాన్




క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను-మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను-మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది.

ఇందులో డ్రామా, ఎమోషన్స్, విఎఫ్ఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్ట్‌ల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మి శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు. డబ్బింగ్ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరింది.

# థియేటర్లలో గుంటూరు కారం సందడి

## మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం




ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వడుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్ట్‌లందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లాస్, మాస్, ఫ్యామిలీ లేదా యూత్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించగల, అన్ని వర్గాలలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మామూలుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు. ఆయన పాత్ర తీరుని తెలుపుతూ విడుదల చేసిన గ్లింప్స్.. అలాగే టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేశాయి. ఈసారి మహేష్ బాబు సరికొత్తగా కనిపిస్తున్నారు. ఆయన చెప్పే డైలాగ్స్, ఆయన యాటిట్యూడ్, ఆయన ఎనర్జీ అన్నీ కూడా ఇటీవలి కాలంలో ఆయన చేస్తున్న చిత్రాలకు భిన్నంగా సరికొత్తగా ఉన్నాయి. దాదాపుగా మహేష్ శైలి ఆయన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ స్నేహపూర్వక శైలిని, మాస్ పాత్రలలో బాడీ లాంగ్వేజ్‌ని గుర్తు చేస్తుంది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతిబాబు, జయరామ్ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

# షూటింగ్‌లో నితిన్‌కు గాయాలు



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్‌కు ప్రమాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. నితిన్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో తమ్ముడు అనే సినిమా చేస్తుండగా.. దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ ప్రారంభంకాగా.. షూటింగ్ కోసం మారేడుమిల్లి అడవులకు వెళ్లారు. షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సన్నీ వేశాలు జరుగుతున్న సమయంలో నితిన్‌కు గాయాలు అయినట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలపై.. నితిన్ టీమ్ తాజాగా స్పందించింది. నితిన్ గాయపడినట్లు వస్తున్న వార్తలు అబద్ధమని వాటిలో నిజం లేదని తెలిపాయి. నితిన్ ప్రస్తుతం భుజం నొప్పితో బాధపడుతున్నాడని ఈ కారణంగానే కొన్ని రోజులు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చాడని తెలిపింది. భుజం నొప్పి కారణంగా ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నాడని వెల్లడించింది. తమ్ముడు సినిమాలో నటిస్తున్న నితిన్ ప్రస్తుతం ఒక మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆయన చివరిగా నటించిన 'ఎక్స్‌ట్రా.. ఆర్డినరీ మ్యాన్', మాచర్ల నియోజక వర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌లు అందుకున్న విషయం తెలసిందే. దీంతో తన ఆశలన్నీ 'తమ్ముడి' పైనే పెట్టుకున్నాడు.

# కంగువ షూటింగ్ పూర్తి




సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ కథానాయిక. బాబీడియోల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అప్డేట్‌ను సూర్య అభిమానులతో పంచుకున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 'కంగువ'లో నా చివరి షాట్ పూర్తయింది. ఒక ముగింపు, మరెన్నో గొప్ప ప్రారంభాలకు పునాది వేస్తుంది. వెండితెరపై 'కంగువ'ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గొప్ప దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించిన శివకు నా ధన్యవాదాలు' అని సూర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్య స్టిల్‌ను మేకర్స్ షేర్ చేశారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# సుకుమార్‌కు బర్త్‌డే విషెష్ చెప్పిన పుష్ప



టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. 19ఏళ్ల క్రితం 'ఆర్య' సినిమాతో ఇండస్ట్రీలోకి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే ప్రతిభ కలిగిన దర్శకుడిగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక 2021లో వచ్చిన పుష్ప సినిమాతో ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. రాజమౌళి తర్వాత టాలీవుడ్ సినిమాను జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. ఇదిలావుంటే.. నేడు ఈ లెక్కల మాస్టారు పుట్టినరోజు. ఈరోజు ఆయన 53వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడికి అభిమానులు, సెలెబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాజాగా టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సుకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. హ్యాపి బర్త్‌డే టూ మై జీనియస్ సుక్కు డార్లింగ్ అంటూ బన్నీ రాసుకోచ్చాడు. దీనితో పాటు 'పుష్ప: ది రైజ్' సెట్స్ నుంచి ఒక చిత్రాన్ని పంచుకున్నాడు. ప్రస్తుతం సుకుమార్ పుష్ప సీక్వెల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా వస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన హీరోయిన్ గా నటిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.

# నెట్‌ప్లిక్స్ నుంచి అన్నపూరణి ఔట్




కోలీవుడ్ లేడి సూపర్ స్టార్ నయనతార తాజాగా నటించిన చిత్రం 'అన్నపూరణి'. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించాడు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపించలేకపోయినా.. ఓటీటీలో మాత్రం అభిమానుల ను ఆకట్టుకున్నది. ప్రస్తుతం ఈ చిత్రం నెట్‌ప్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్‌ను నిలిపివేస్తునట్లు నెట్‌ప్లిక్స్ ప్రకటించింది. ఈ సినిమా రాముడిని కించపరిచేలా ఉందంటూ ముంబై పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాముడు కూడా మాంసం తిన్నాడని.. ఇది వాల్మీకి అయోధ్య కాండలో ఉంది అంటూ ఒక డైలాగ్ ఉంటుంది. అయితే తాజాగా ఈ సినిమా చూసిన మహారాష్ట్రకు చెందిన శివసేన మాజీ నేత రమేశ్ సోలంకి మూవీలోని కొన్ని సీన్స్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ముంబై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 'అన్నపూరణి' సినిమాలో రాముడు కూడా మాంసం తిన్నాడు అనడం.. శ్రీరాముడిని కించపరిచేలా ఉందని.. అలాగే హీరో ముస్లిం అయ్యి ఉండడం, హీరోయిన్ బ్రాహ్మణ కుటుంబానికి చెంది ఉండడంతో లవ్ జీహాద్‌ను ప్రోత్సహించేలా ఉందని.. ఈ మూవీ నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని రమేశ్ సోలంకి ఫిర్యాదులో పేర్కొన్నాడు. అలాగే ఈ సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్న నెట్ ఫ్లిక్స్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఈ విషయంపై వివాదం ఎక్కువ అవ్వడంతో నెట్‌ప్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే ఈ సినిమా విషయంలో నయనతారపై కూడా కేసు నమోదు అయ్యింది.

# నాసామిరంగా.. ఈసారి ఊపేస్తాం - సంక్రాంతి సినిమాపై నాగార్జున





'తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ. ప్రేక్షకులు గతంలో నా సంక్రాంతి సినిమాలను గొప్ప హిట్ చేశారు. ఇప్పుడు 'నా సామిరంగ' చిత్రాన్ని కూడా అదే రీతిలో ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఈ సారి పండుగకు కిష్టయ్య వస్తున్నాడు. 'నా సామిరంగ' అంటూ బాక్సాఫీసును కొట్టబోతున్నాడు' అని నాగార్జున అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'నా సామిరంగ' చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ దర్శకుడు. ఇప్పటికే ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి. అన్నింటినీ ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాను. నాన్నగారి ఆజ్ఞగా భావించి 'నా సామిరంగ' చిత్రం చేశాను. కీరవాణి అద్భుతమైన పాటలు ఇచ్చారు. మూడు నెలల్లో ఈ సినిమాను పూర్తి చేయడం ఒక రికార్డు' అని తెలిపారు. అల్లరి నరేశ్ మాట్లాడుతూ 'చిన్నతనం నుంచి నేను నాగార్జున గారికి అభిమానిని. ఈలలు వేస్తూ థియేటర్లలో ఆయన సినిమాలు చూశాను. కీరవాణి, చంద్రబోస్ గారు మా టీంకు అండగా నిలిచారు' అని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'నాగార్జున గారితో కలసి నటించడం మరచిపోలేని అనుభవం. అక్కినేని అభిమానులందరూ ఈసారి థియేటర్లలో పండుగ చేసుకోవడం ఖాయం' అన్నారు. విజయ్ బిన్నీ మాట్లాడుతూ 'చాలా తక్కువ టైంలో మంచి క్వాలిటీతో సినిమాను పూర్తి చేశాం. నా సాంగ్స్ చూసి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి ఉంటాను. యూనిట్‌లో ప్రతి ఒక్కరి సహకారంతో సినిమాను అనుకున్న విధంగా తెరకెక్కించగలిగాను' అన్నారు. కీరవాణి మాట్లాడుతూ 'కొత్త ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇవ్వడంలో నాగార్జున ముందుంటారు. 'నా సామిరంగ'తో విజయ్ దర్శకుడిగా హిట్ అందుకోవాలి' అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి నాగార్జున గారు నన్ను ఆహ్వానించడమే గొప్ప గౌర వం అని చంద్రబోస్ తెలిపారు. నాగార్జున గారి లాంటి స్టార్‌తో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆశికా రంగనాథ్ చెప్పారు.

# లంచాలు పెట్టు, అక్రమ అపార్ట్మెంట్లు కట్టు

- రెండు అంతస్తులకు అనుమతులు ఐదు అంతస్తుల నిర్మాణాలు
- రెండు నోటీసులు ఇచ్చారు కూల్చివేయడం వద్దనుకున్నారు
- అవినీతి అక్రమంలో మునిగితేలుతున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్
- అవినీతి అక్రమ నిర్మాణాలు, ప్రోత్సహించడమే ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీనా.?
- న్యాక్ ఇంజనీర్లు నోటీసులు జారీ చేయకుండా ఏం డ్యూటీ చేస్తున్నారో.?
- జోనల్ కమిషనర్ డ్యూటీ చేస్తున్నారా.? అవినీతి అక్రమాలపై స్పందించరా.?





సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమార్కులు టౌన్ ప్లానింగ్ అధికారుల చొరువతో జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కేస్తున్నారు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ స్పందించకపోవడం చూస్తుంటే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు ఉన్నత అధికారుల కనుసైగల్లో జరుగుతున్నాయా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వాళ్ళ సొంత ఆదాయం భారీగా పెంచుకుంటున్నారు. చైన్ మెన్ నుండి సిసిపి స్థాయి వరకు అక్రమ నిర్మాణాలలో హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు స్పందించకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు మామూళ్లకు అలవాటు పడి ప్రభుత్వ నియమ నిబంధనలను గాలికి వదిలేసారని అందుకోసమే నగరంలో ఎక్కడ చూసిన ప్రమాదాలు జరగడం వెనక అధికారుల అవినీతి, బాధ్యతారాహిత్యమే కారణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం కూల్చివేతలు చేయడం ఎప్పుడూ మానేశారు ఎందుకంటే ప్రతిదానికి ఒక లెక్క ఉంటుంది అలా లెక్కలు చూసుకుంటూ అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేయకుండా చోద్యం చూస్తూ అక్రమ సంపాదనను పెంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేసి ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనుక ఏ ఏ అధికారికి ఎంత భారీ స్థాయిలో మామూళ్లు అందాయో అని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. చివరికి నార్త్ జోన్ జోనల్ కమిషనర్ సైతం అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత అధికారులు కూడా అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపకుండా మౌనం వహించడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి తప్ప ఎక్కడ తగ్గడం లేదు. అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి కావాల్సిన సెటిల్మెంట్లు చేసుకొని మనం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## 2 అంతస్తులకు అనుమతులు 5 అంతస్తుల నిర్మాణాలు..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలమండి డివిజన్ నందు రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించడం ఇక్కడ సర్వసాధారణం ఎందుకంటే ప్రజాప్రతినిధుల, అధికారుల కనుసైగల్లో మామూళ్ల అక్రమ నిర్మాణాలు జరిగిపోతునే ఉన్నాయి. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు 2 నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవడం పూర్తిగా మానేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పక్కింటి నెంబర్ 44 టిఆర్టి క్వాటర్స్ ఐదు అంతస్తుల అక్రమ అపార్ట్మెంట్ ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్నారని దానితోపాటు పక్కింటి నెంబర్ 12-10-403/ఎ/4 ఐదు అంతస్తుల అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు తప్ప కూల్చివేతలు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ అక్రమ నిర్మాణాల వెనుక అధికారులకు లంచాల రూపంలో లక్షల నజరానా అందుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా అధికారులు సిబ్బంది అక్రమాలకు అవినీతికి పాల్పడడంతో జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాల అభివృద్ధి బాగానే జరుగుతున్న ప్రభుత్వానికి రావలసిన ఆదాయం మాత్రం పూర్తిగా కుంటుబడిపోతుంది. ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్లు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతున్న చోద్యం చూడడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై చర్యలు తీసుకుంటారో లేక వదిలేస్తారొ వేచి చూద్దాం.

# బీఆర్ఎస్ తిరిగి టీఆర్ఎస్‌గా మార్పు.?







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన బీఆర్ఎస్ తిరిగి శక్తి పుంజుకొనే ప్రయత్నం చేస్తోంది. త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అందులో భాగంగా నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది. ఇదే సమయంలో పార్టీ పేరు పైన చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ను తిరిగి టీఆర్ఎస్ గా మార్పు చేయాలని సీనియర్లు కోరుతున్నారు. మరి ఈ దిశగా కేసీఆర్ అంగీకరిస్తారా.

### తిరిగి మారుస్తారా.?

బీఆర్ఎస్ పేరును తిరిగి టీఆర్ఎస్ మార్చే ఆలోచన ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పేరులో తెలంగాణ లేకపోవటం నష్టం చేసిందనే అభిప్రాయంలో సీనియర్లు ఉన్నారు. దీంతో, తిరిగి పార్టీ పేరును టీఆర్ఎస్ గా మార్చాలని కోరుతున్నారు. తాజాగా పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పార్టీలో తెలంగాణను తీసేసి భారత్‌ను చేర్చడం వల్ల బీఆర్ఎస్ తమది కాదన్న భావన ప్రజల్లోకి వెళ్లిందని చెప్పుకొచ్చారు. కొంత మంది ప్రజలు అలా భావించి పార్టీకి దూరమై ఉంటారనే అభిప్రాయం వ్యక్తం చేసారు. తెలంగాణ ఇంటి పార్టీగా పేరులోనే తెలంగాణ ఉండాలనేది సీనియర్లు చెబుతున్న మాట. పార్టీ పేరులో తిరిగి తెలంగాణ చేర్చటం ద్వారా పూర్వవైభవం సాధ్యమేనని అంచనా వేస్తున్నారు.

### సీనియర్ల కీలక వ్యాఖ్యలు

ఎక్కువమంది కార్యకర్తలు కూడా అదే అభిప్రాయపడుతున్నట్టు కడియం చెప్పినట్టు సమాచారం. పార్టీ పేరులో 'తెలంగాణ'ను తొలగించి, 'భారత్' చేర్చడం వల్ల తెలంగాణ సెంటిమెంట్‌పై ప్రభావం చూపుతోందనే వాదన పార్టీలో వినిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా పార్టీలో తిరిగి తెలంగాణ ఉండేలా బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చాలని కోరుతున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలోనే కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేయటం ప్రాధాన్యతగా మారింది. ఒకవేళ జాతీయస్థాయి రాజకీయాల్లో బీఆర్ఎస్ ఉండాలనుకుంటే అలాగే ఉంచి.. రాష్ట్ర రాజకీయాలకు 'టీఆర్ఎస్'ను తెర మీదకు తీసుకొచ్చే విషయాన్ని ఆలోచించాలి. ఇందులో న్యాయపరమైన అంశాలేమైనా ఉంటే మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వంటివారు ఈ విషయంలో సంబంధిత నిపుణులతో చర్చిస్తే బాగుంటుందని చెప్పుకొచ్చారు.

### కేసీఆర్ సిద్ధమేనా.?

ఈ మార్పు అంశాన్ని కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కడియం శ్రీహరి వివరించారు. అయితే, ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోనూ పోటీ చేయాలని కేసీఆర్ ఆలోచన గా తెలుస్తోంది.

కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురు కావటంతో ఇప్పుడు ముందుగా తెలంగాణలో తిరిగి బలం పెంచుకుని పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమయంలో పార్టీ మార్పు పైన చర్చ మొదలైంది. అదే విధంగా పార్టీ పరంగానూ కీలక పదవుల్లో మార్పులు జరుగుతాయని ప్రచారం సాగుతోంది. కేటీఆర్ పార్లమెంట్ కు పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ పేరు తిరిగి టీఆర్ఎస్ గా మార్చాలనే డిమాండ్ పైన కేసీఆర్ తీసుకొనే నిర్ణయం పైన ఆసక్తి నెలకొంది.

# మేం అధికారంలోకి వచ్చుంటే కేటీఆర్‌ను బొక్కలో వేసే వాళ్లం

- కేసీఆర్ ఒంట్లో ఉన్నదంతా మద్యమే
- కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను బొక్కలో వేసి ఊచలు లెక్కించేవాళ్లమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నామనే భావనతో అహంకారంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ సహా ఆ కుటుంబమంతా రాష్ట్రాన్ని దోచుకుతిన్నదని మండిపడ్డారు. రాష్ట్రం కోసం కేసీఆర్ రక్తం చిందించారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ఒంట్లో ఉన్నదంతా మద్యమే తప్ప రక్తం ఎక్కడిదని ఎద్దేవా చేశారు. ప్రజల రక్తాన్ని పీల్చుకున్న తిన్న రాబందు రక్తం చిందించెప్పుడని ప్రశ్నించారు బండి సంజయ్. ఆ మాటకొస్తే రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం రక్తం చిందించింది బీజేపీ కార్యకర్తలేనని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ధాన్యం కొనేవాళ్లు లేక రైతులు కల్లాల దగ్గర నానా కష్టాలు పడుతుంటే నల్గొండ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించడానికి వెళ్లినప్పుడు పోలీసులతో కొట్టించారని బండి సంజయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ గూండాలతో తమపై రాళ్ల దాడి చేయించారని అప్పుడు బీజేపీ కార్యకర్తలు రక్తం చిందించారన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగులు అల్లాడుతుంటే వాళ్ల పక్షాన పోరాడిన బీజేపీ కార్యకర్తలను లాఠీలతో కొట్టించి రక్తం చిందేలా చేశారని వివరించారు. 317 జీవో సవరణ కోసం ఉద్యోగుల పక్షాన పోరాడితే కొట్టించి జైల్లో వేశారన్నారు. ఆర్టీసీ, ఇంటర్మీడియట్ విద్యార్థుల పక్షాన పోరాడితే రక్తం చిందేలా కొట్టించారన్నారు. లాఠీదెబ్బలు, రాళ్ల దెబ్బలు తిన్నది, జైళ్లకు పోయింది, రక్తాన్ని చిందించింది తామేనని కేసీఆర్ రక్తం చిందించింది ఎక్కడ.? అని బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం, కేటీఆర్ చేసిన అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీ కావని.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికే కేటీఆర్‌ను జైల్లో వేసి ఊచలు లెక్కించేలా చేసేవాళ్లమని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ చేసిన అరాచకాలు, అక్రమాలు, ప్రజలను పెట్టిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబ అరాచకాలు, అవినీతిని ఇంకా ఎందుకు ఉపేక్షిస్తుందో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడకుండా ఒక్కటంటే ఒక్క పని అయినా



చేసిందా అని బండి సంజయ్ ప్రశ్నించారు.

# జగన్ సర్కార్‌కు ఈసీ భారీ షాక్

- దూరంగా ఉంచిన వారే డ్యూటీలోకి




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ వైసీపీ ప్రభుత్వానికి భారీ షాకిచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీలో అధికారులు అధికార పార్టీ మాట విని అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు వచ్చిన ఈసీ.. విజయవాడలో నిర్వహించిన సమీక్షలో అక్షింతలు వేసింది. తటస్థంగా ఉంటారా లేదా అని ప్రశ్నించింది. దీంతో కలెక్టర్లు, ఎస్పీలు ఇరుకునపడ్డారు. దీనికి కొనసాగింపుగా ఇవాళ ఈసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎన్నికల విధులకు వైసీపీ ప్రభుత్వం సచివాలయాల సిబ్బందిని బీఎల్వోలు, ఇతర అధికారులుగా నియమిస్తోంది. గతంలో టీచర్లు నిర్వహించిన ఈ విధుల్ని వారికి దూరం చేసింది. టీచర్లకు బోధనేతర విధులు అప్పగించరాదని తీసుకున్న నిర్ణయంలో భాగంగా వీరికి ఎన్నికల విధుల నుంచి తప్పించింది. దీంతో గతంలో వద్దన్నా విధులు అప్పగించి ఇప్పుడు హఠాత్తుగా తమకు నష్టం జరుగుతుందన్న భయంతో తమను ఎన్నికల విధుల నుంచి తప్పించడమేంటని వారు ఆగ్రహంగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్ని సచివాలయాల సిబ్బంది సాయంతోనే నిర్వహించేలా వైసీపీ ప్రభుత్వం పావులు కదుపుతోంది. కానీ విజయవాడలో నిర్వహించిన తాజా సమీక్షలో సచివాలయాల సిబ్బంది ఎన్నికల విధులకు సరిపోరనే అంచనాకు వచ్చిన ఈసీ టీచర్లను సైతం ఎన్నికల విధులకు అనుమతిస్తూ ఇవాళ నిర్ణయం తీసుకుంది. దీంతో వైసీపీ ప్రభుత్వం కోరుకోని టీచర్లు ఇప్పుడు ఎన్నికల విధులు నిర్వహించబోతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులు అనుకూలంగా ఉండాలని ఏ ప్రభుత్వమైనా కోరుకుంటుంది. కానీ ఇప్పుడు ఈసీ నిర్ణయంతో పరిస్థితి మొత్తం మారిపోయింది.

## తెలంగాణలో ఎంపి ఎలక్షన్స్‌పై కాంగ్రెస్ ఫోకస్

- మంత్రులతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే భేటీ
- 14 ఎంపి సీట్లలో గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం
- సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశం




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో విజయంతో ఊపుమీదున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికలపై కూడా దృష్టి సారించింది. రానున్న ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ లోక్‌సభ సమన్వయ కర్తలతో ఢిల్లీలో అధిష్ఠానంకీలక భేటీ నిర్వహించింది. రానున్న ఎన్నికల్లో అమలు చేయాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు నేతలు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తెలంగాణలోని 17 స్థానాలకు..14 మంది కోఆర్డినేటర్లను నియమించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి శ్రీనివాసరెడ్డికి రెండేసి లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా నేటి సమావేశంలో.. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకోవడంపై నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. మొత్తం మీద టార్గెట్ 14 గా పెట్టినట్లు తెలుస్తోంది.. ఇదే వ్యూహంతో ముందుకు సాగాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.. మరోవైపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నుండి 13 నుంచి 14 సీట్లు గెలవబోతున్నామని సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.. . విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నట్టు చెప్పారు. ఇక రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని నేతలంతా పనిచేస్తామని మరో మంత్రి సీతక్క అన్నారు... త్వరలో అభ్యర్థుల పేర్లు అధిష్ఠానానికి నివేదిస్తామని.. ఫిబ్రవరి లోపు ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని చెప్పారు. నేటి సమావేశంలో ఆయా అంశాలపై రాష్ట్ర నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో కలసికట్టుగా ఎంపి సీట్లను సాధించాలన్నారు. మంత్రులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు గురువారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి సంబంధించిన పలు విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రచారం ఎలా ఉండాలి, పోల్ మేనేజ్మెంట్, ప్రజలతో మమేకం అవ్వడంపై ఖర్గే మార్గానిర్దేశర చేశారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని భావిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 కి 17 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయని తెలిపారు. రెండు, మూడు స్థానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య పోటీ ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని చెప్పారు. 17 కి 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 70 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని మొదట చెప్పింది తానేనని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా పార్లమెంటు సీటును 3 లక్షల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. 14 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచు కుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ రెడ్డితో పాటు సమన్వయకర్తలను సమీక్షల కోసం ఢిల్లీకి ఆహ్వానించింది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. అయితే పలు కారణాల వలన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రద్దు అయింది.దీంతో మొట్టమొదటి పార్లమెంట్ సమీక్షా సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి దూరం అయ్యారు. పార్లమెంటు ఎన్నికలపై తన అభిప్రాయాన్ని అధిష్టానానికి ఇప్పటికే తెలిపినందున రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు అయినట్లుగా తెలుస్తోంది. సీఎం షెడ్యూల్ లో సైతం ఢిల్లీ టూర్ లేదంటున్న సీఎంఓ వర్గాలు ప్రకటించాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై కూడా ఇప్పటికే అధిష్టానంతో చర్చించి అనుమతి తీసుకున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలపై పార్టీ ఫోకస్ పెట్టింది. తెలంగాణలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో.. పార్టీ ముఖ్య నేతలు తీవ్రంగా పాటుపడుతున్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ మంత్రులు కొందరు ఢిల్లీకి వెళ్లారు.లోక్ సభ ఎన్నికల సన్నద్ధత సమావేశంలో ఖర్గేతో చర్చించారు. తెలంగాణ లోక్ సభ ఇంచార్జిలతో అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే అయ్యారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల అంశంపై చర్చించారు. లోక్ సభ స్థానాల్లో విజయం కోసం ఎలా చేయాలన్న దానిపై తెలంగాణ మంత్రులకు ఖర్గే సూచించారు. అలాగే టిక్కెట్ ఆశిస్తున్నవాళ్ల జాబితాను అధిష్టానం ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఉంచారు . అభ్యర్థుల్ని పరిశీలించి అధిష్టానం తన నిర్ణయం ప్రకటిస్తుంది. ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. తిరిగి వచ్చాక లోక్‌సభ నియోజకవర్గాలకు సమన్వకర్తలతో సమీక్షలు నిర్వహిస్తారని సమాచారం. ఇదిలావుంటే రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు పంపించారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు అద్దంకి దయాకర్ పేరును ఎమ్మెల్సీ లుగా ఖరారు చేయాలని సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588